Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

నిడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 6-8-42 * No. 123

"మిత్రమండలితో కలసి భారతదేశం యుద్ధంచేయాలంటే బ్రిటిషు అధికారం పోవలెను"

అఖిలభారత కాంగ్రెసు సంఘ నిర్ణయానికి వర్కింగు కమిటీ తీర్మానం

రాష్ట్రస్వాతంత్ర్యంతోగూడిన ఫెడరలు ప్రభుత్వ నిర్మాణసూచన

ప్రపంచసమాఖ్యలో స్వతంత్ర భారతదేశం చేరును

గాంధీజీనాయకత్వము ననుసరింపవలె నని ప్రజలకు సందేశం

బొంబయి, ఆగస్టు 5:—

కాంగ్రెసు వర్కింగు కమిటీ నేడు 12 వందలు అక్షరాలు గల తీర్మానాన్ని చేస్తూ బ్రిటిషు అధికారం వైదొలగిపోవలెననిన్ని, అప్పుడే భారతదేశం మిత్రమండలితో గలసి శత్రుమండలిమీద పటుతరంగా పోరాడటానికి అవకాశం కలుగుననిన్ని కాంగ్రెసు అదివరలో కోరుతున్నదాన్ని, కాంగ్రెసు వైఖరిని పునశ్చరణ చేసింది.

ప్రపంచ సమాఖ్య

ఆసియాఖండంలోని ప్రజలకందరికీ స్వాతంత్ర్యం ముఖ్యంగా యేర్పడాలనే అంశాన్ని ఉద్ఘాటిస్తూ స్వతంత్రభారత దేశము ప్రపంచసమాఖ్యలో చేరటానికి యిష్టపడుననిన్ని, యీ సమాఖ్య యుద్ధసమయంలో మిత్రమండలిరాజ్యాలతో ప్రారంభం గావచ్చుననిన్ని ఆ తీర్మానంలో ఉంది.

ఫెడరలు ప్రభుత్వం

రాష్ట్రాలకు సంపూర్ణస్వాతంత్ర్యం యిస్తూ, రాష్ట్రాలకే మిగిలిన అనిర్వచితములన అధికారాలన్నీ యిస్తూ భారతదేశానికి ఫెడరలు ప్రభుత్వమే తగినదనిన్ని యీ తీర్మానంలో సూచించిరి.

మిత్రమండలికి కడసారి విజ్ఞప్తి

కాంగ్రెసు వాంఛితాన్ని అంగీకరించవలసిందిగా గ్రేటుబ్రిటనుకు, మిత్రమండలి రాజ్యాలకు యీ తీర్మానంలోనే తుదితుణం కడసారి విజ్ఞప్తి చేసిరి.

అవసరమైతే సార్వజనికోద్యమం

ఈ లోగా బ్రిటిషు ప్రభుత్వవైఖరి మారక అవసరమైతే కాంగ్రెసు గాంధిమహాత్ముని నాయకత్వంకింద సార్వజనికోద్యమాన్ని ప్రారంభించవలసి ఉంటుంది.

ఈ తీర్మానం అ. భా. కాం. సంఘం అంగీకరించుటకుగాను ఆ సభలో నుపపాదింపబడును. అనగా వార్ధా వర్కింగుకమిటీ తీర్మానాన్ని అనువదించుటమే అగును.

భా. కాం. కార్యసంఘసభలో ఆమోదింపబడిన తీర్మానము

బొంబాయి, ఆగస్టు 5:—

ఎల్లుండి బొంబాయిలో ప్రారంభము కానున్న భారత కాంగ్రెసు సంఘసభలో ఉపపాదించబడవలసిన తీర్మానము నేడు భారతకాంగ్రెసు కార్యసంఘసభలో ఆమోదింపబడెను. దీనిలో యీలాగు వున్నది.

" 14-7-1942వ తేదిని భారత కాంగ్రెసు కార్యసంఘసభలో ఆమోదించబడిన తీర్మానములోని విషయములను గురించిన్నీ, దరిమిలాను యేర్పడిన పరిస్థితులను గురించిన్నీ, యుద్ధముయొక్క రీతినిగురించిన్నీ, బ్రిటిషు గవర్నమెంటుకు సంబంధించిన బాధ్యతగల బ్రిటిషు రాజకీయనాయకులు చేసిన ప్రకటనలను గురించిన్నీ, విదేశములలోను ఇండియాలోను వెలువడిన వ్యాఖ్యలను విమర్శలను గురించిన్నీ, భారతకాంగ్రెసు సంఘమువారు మిక్కిలి శ్రద్ధగా ఆలోచించారు. ఈ తీర్మానమును యీసభవారు ఆమోదిస్తున్నారు. దీనిని స్థిరపరుస్తున్నారు. దరిమిలాను జరిగిన విషయములవల్ల యీ తీర్మానము సరియైనదే అని మరింత బాగుగా స్థిరపడినది. ఇండియాకు మేలు కలుగుటకున్నూ మిత్రమండలి ఆశయములు కొనసాగుటకున్నూ కూడా ఇండియాలో బ్రిటిషువారి పరిపాలనము వెంటనే తొలగిపోవుట ముఖ్యతమ మని వీటివల్ల మరింత స్పష్టమైనది. ఇండియాలో బ్రిటిషువారి పరిపాలనము జరుగుచుండుటవల్ల ఇండియాకు అగౌరవమున్నూ దౌర్బల్యమున్నూ యింకా చాలా అధికమవుతున్నాయి. ఇండియా దేశమును రక్షించుటలోను ప్రపంచస్వాతంత్ర్యమునకు తోడ్పడుటలోను భారతీయులకు దినదినము అసమర్థత చాలా అధికమవుతున్నది.

ప్రస్తుతము చీనా దేశములలో జరుగుతూవున్న యుద్ధములలో యీదేశాలవారి స్థితి యిప్పుడు చక్కటికంటె చాలా ఆందోళనకరముగా వున్నది. ఈ రెండుదేశాలవారున్ను అత్యధికమైన శౌర్యముతో శత్రువులతో పోరాడుతున్నందుకు యీసంఘమువారు యీరెండు దేశాలవారిని చాలా ప్రశంసిస్తున్నారు.

ఇండియాకు స్వాతంత్ర్యము కలుగుట ముఖ్యావసరము

ఇందువల్ల ప్రమాదము చాలా అధికమవుతున్నది. ఇప్పటివరకు యుద్ధవిషయములో మిత్రమండలివారు చేసిన యేర్పాటులవల్ల చాలాసారులు మిక్కిలి హానికరములైన ఫలితములే కలిగాయి. గనక స్వాతంత్ర్యము కొరకు పనిచేస్తున్నవారున్నూ శత్రువులతో యుద్ధముచేస్తున్న దేశములవారిపట్ల సానుభూతిని కలిగియున్నవారున్నూ మిత్రమండలివారు యుద్ధవిషయములో అనుసరిస్తూవున్న పద్ధతిని పరీక్షించుట యిప్పుడు ముఖ్యకర్తవ్యముగా యేర్పడ్డది. ఇప్పటివరకున్ను మిత్రమండలివారవలంబిస్తున్న పద్ధతులవల్లను ఆశయములవల్లను విజయము కలుగదని యిదివరకు కలిగిన అనుభవమువల్ల స్పష్టమైనది. వీటిని వీరు వదిలివేస్తేగాని విజయము కలుగదు. తమ అధీనములోవున్న దేశములలోను తమ అధినివేశములలోను ఇటుపైనికూడా నిరంకుశపరిపాలనమును కొనసాగుటకున్నూ సామ్రాజ్యతత్వ సాంప్రదాయమున్నూ పద్ధతులున్నూ అంతరించిపోకుండా వుండుటకున్ను తగిన పద్ధతినే యిప్పుడు బ్రిటనుదొరతనమువారు రవలంబిస్తున్నారు గాని ప్రపంచములో అన్ని దేశాలకు కూడా తంత్ర్యము లభించేలాగు చేయుటకు తగిన పద్ధతిని వీరవలంబించుటలేదు బ్రిటనుదేశమునకు ఒక సామ్రాజ్యముండుటవల్ల బ్రిటను దేశీయులకు బాధ్యతయున్ను అపాయమున్ను చాలా అధికమయినవే గాని వారిబలము అధికము కాలేదు. నవీన సామ్రాజ్యతత్వమునకు యిప్పుడు ప్రధాన స్థానము గావున్న ఇండియాదేశసమస్యకు యిప్పుడీ ప్రశ్నలో అత్యధికమైన ప్రాముఖ్యత కలిగింది. ఇండియాదేశ స్వాతంత్ర్యమును బట్టే బ్రిటను మొదలైన మిత్రమండలి దేశాల నిజాభిప్రాయము అందరికి కూడా మిక్కిలి స్పష్టముగా తెలుస్తుంది. ఆసియా, ఆఫ్రికాఖండములలోని ప్రజలకు ఉత్సాహము ఆశ చాలా అధికమవుతాయి. ఇండియాలో బ్రిటిషువారి పరిపాలనము తొలగుటమీదనే యుద్ధముయొక్క భావి ఫలితమున్ను స్వాతంత్ర్య ప్రజాప్రభుత్వ సిద్ధాంతముల సఫలతయున్నుకూడా ఆధారపడివున్నాయి గనక వెంటనే ఇండియాలో బ్రిటిషువారి పరిపాలనము తొలగుట యిప్పుడొక ముఖ్యతమైన సమస్యగా యేర్పడ్డది. ఇండియాకు స్వాతంత్ర్యము లభించినయెడల భారతీయులందరుకూడా యుద్ధములో మిత్రమండలికి మనఃపూర్వకముగా సహాయము చేస్తారు. నాజి ఫాసిస్టు సామ్రాజ్యవాద సిద్ధాంతములు పూర్తిగా అంతరించిపోతాయి. ఇండియాలోవున్న అపారమైన వస్తుసంపదనంతను భారతీయులందరుకూడా యుద్ధములో మిత్రమండలికి మనఃపూర్వకముగా సహాయము చేస్తారు. నాజి ఫాసిస్టు సామ్రాజ్యవాద సిద్ధాంతములు పూర్తిగా అంతరించిపోతాయి. ఇండియాలోవున్న అపారమైన వస్తుసంపదనంతను భారతీయులందరుకూడా యుద్ధములో మిత్రమండలికి మనఃపూర్వకముగా సహాయము చేస్తారు. నాజి ఫాసిస్టు సామ్రాజ్యవాద సిద్ధాంతములు పూర్తిగా అంతరించిపోతాయి. ఇండియాలోవున్న అపారమైన వస్తుసంపదనంతను భార

(3-వ పేజి చూడుడు)

బొంబయిలో గాంధిమహాత్ముడు

మహాత్మునికి సంపూర్ణముగా తోడ్పడవలెను

భారతీయులకు పండిత నెహ్రూ ఉద్బోధము

కాంగ్రెసు వైఖరి సమర్థనము

బొంబాయి, ఆగస్టు 5:—

నేటిసాయంకాలము పెరేలులో జరిగిన మహాసభయందు పసన్యసించుచు, కాంగ్రెస్ వారు ప్రస్తుత మవలంబించుచున్న వైఖరికి కారణములేవో వర్కింగ్ కమిటీ సభ్యులగు పండిత జవహర్‌లాల్ గారును శంకరరావు దేవు గారును వివరించిచెప్పిరి:—

బ్రిటిష్‌వారు భారతదేశమును వదలివెళ్లవలెను ఉద్యమమునకు తాను ప్రతికూలుడుగా నుండెననుమాటలను నెహ్రూ గారు తిరస్కరించిరి. ఆంగ్లేయులు భారతదేశము నుండి వెళ్లిపోవలెనని తాను చాలసంవత్సరముల నుండి కోరుచుండెననని ఆయన చెప్పెను. బ్రిటిష్‌సేనలు దేశమునుండివెడలిపోవుచో జపానువారు దేశములోనికి ప్రవేశింపవచ్చుననిమాత్రము తాను భయపడుచుండెను. ఈ సంశయమునకు మహాత్ముడిపుడు సంతృప్తికరమగు ప్రత్యుత్తర మొసంగెనని నెహ్రూ గారనిరి.

మహాత్ముని ఉద్యమమునకు భారతీయులు సంపూర్ణముగా తోడ్పడవలెనని నెహ్రూ గారు కోరిరి. జపానువారు దేశమంతటిని ఆక్రమించుట యెన్నటికిని వీలుకాదని నెహ్రూ గారనిరి.

పండిత నెహ్రూ ప్రసంగము

పండిత నెహ్రూ గారీక్రింది విధముగా చెప్పిరి:—

ముందెప్పుడో భారతదేశమునకు స్వాతంత్ర్య మిత్తుమని వాగ్దానము చేయుట, గారంటీచేయుట భారతీయుల కెంత మాత్రమును అంగీకారము కాదని ప్రపంచ పరివర్తనములన్నిటిని గమనించిన మీదట కాంగ్రెసువారు నిర్ణయించుకొనిరి. ఇన్నాళ్లనుండియు భారతీయులు గావించుచుండిన స్వాతంత్ర్యపోరాటమునకును, ఇప్పుడు కాంగ్రెసువారు గావించుచున్న స్వాతంత్ర్య పోరాటమునకును భేదములేదు. ప్రపంచము నావరించియున్న మహోపద్రవము నెదుర్కొని, బయటబడి భారతదేశ మభివృద్ధి కావలెనను తలంపుతో యిప్పుడు స్వాతంత్ర్యమునకై కాంగ్రెసువారు పోరాడుచున్నారు.

బొంబాయి అ. భా. కాం. కమిటీసభ ప్రాముఖ్యము

బొంబాయిలో జరుగనున్న అ. భా. కాం. కమిటీ సమావేశము దేశచరిత్రలో చాల చరిత్రాత్మకమైనదిగా వెలయగలదు. ఇంతచరిత్రాత్మకమైనసభ ఈ 25 సంవత్సరములలో నెపుడు జరిగియుండలేదు. ఈ దేశము యికముందు బానిసత్వములో పడియుండరాదనియు, స్వాతంత్ర్యమునకై పోరాటము ప్రారంభింపవలెననియు వర్కింగ్ కమిటీవారు నిర్ణయించిరి. ఈ విషయము ఒక్క కాంగ్రెసుకు మాత్రమేగాక దేశమంతటికిని చాల ముఖ్యమైన విషయము. ఇప్పుడు కాంగ్రెసువారు గావించు నిర్ణయములపై మిత్రమండలి వారి భవిష్యత్తు, అక్షరాజ్యములవారి భవిష్యత్తు ఆధారపడియుండును. వేయేల కాంగ్రెసువారి నిర్ణయము ప్రపంచచరిత్రనే మార్చివేయును. కాంగ్రెసువారు తమ నెత్తిపై బెట్టుకొన్న బాధ్యత చాల గొప్పది. కాంగ్రెసువారికి భారతీయులందరు తోడ్పడెదరనుట నిస్సంశయము. దేశభక్తివల్ల కలిగిన ఆవేశముతో మాత్రమే కాంగ్రెసువారిట్టి నిర్ణయము గావించి యుండలేదు. కాంగ్రెసువారు బహుసున్నితమైన నిర్ణయము గావించిరి; చాల ముఖ్యమైన నిర్ణయము గావించిరి. ఈ విషయమై నేనును, ఇతర కాంగ్రెసు కమిటీసభ్యులను చాల రోజులు ఆలోచించితిమి. సాధకబాధకముల నన్నిటిని పూర్తిగా చర్చించియే నిర్ణయము గావించితిమి.



అక్షరాజ్యములకు గెలుపు కలుగరాదు

భారతదేశ స్వాతంత్ర్యమునకును, యావత్తు మానవకోటి స్వాతంత్ర్యమునకును లంకె యేర్పడియున్నది. ఈ నిర్ణయము ద్వారా చీనా, రష్యాలకు హానికలుగునేమో యని నాకును, ఇతర వర్కింగ్ కమిటీసభ్యులకును అదుర్దాకలిగి యుండెను. ఈ దేశములకు నేను వెళ్లియుంటిని. ఈ రెండుదేశములలోగల నాకు నేను మిత్రులు కలరు. వీరెందుకు పోరాడుచున్నారో, వీరందుకు యింతత్యాగము చేయుచున్నారో నే నెరుంగుదును. అక్షరాజ్యములు గెలుచుచో ప్రపంచములో బానిసత్వమేర్పడి వర్ధిల్లును. ఈ కారణము చేత అక్షరాజ్యముల విజయమునకు తోడ్పడ

(3-వ పేజి చూడుడు)

బ్రిటిషు వాగ్దానం

(*)

సర్ స్టాఫర్డ్ క్రిప్సు సమర్థన

"యుద్ధం ముగియగానే సంపూర్ణ స్వాతంత్ర్యం యిస్తామనలేదా?"

బ్రిటిషు ప్రభుత్వంపోతే వచ్చే కష్టాల వివరణ

లండను, ఆగస్టు 6:—

సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు భారతదేశానికి వచ్చిపోయిన తరువాత కాంగ్రెసు వర్కింగు కమిటీలో గాంధిజీ తయారు చేసిన ముసాయిదాతీర్మానంమీద చర్చ జరిగేటప్పుడు చేసిన విమర్శలకున్నూ, యీ మధ్య భారతదేశం పత్రికలలో ఆయనరాయబారాన్ని గురించిన్ని, అమెరికా దేశీయుల నుద్దేశించి చేసిన ఉపన్యాసంమీదనున్నూ చేసిన విమర్శలకున్నూ సమాధానం చెపుతూ ఒక ప్రకటనను నిన్న బుధవారం చేసిరి అందులో భారతదేశానికి ఒక ముఖ్యమైన సందేశం వుంది. ఆ ప్రకటన యీ క్రిందివిధంగా వుంది.

బ్రిటిషు వైఖరి

"బ్రిటిషు వైఖరిని గురించి యేమాత్రం సందేహం ఉండ నక్కరలేదు. క్రిందటివారం భారతమంత్రి ఒక ప్రకటన చేస్తూ నేను ఇండియాకు నాతో తీసుకొని వెళ్లిన ప్రకటనలో వివరించిన యుద్దేశములను నెరవేర్పుటకు సిద్ధముగానున్నట్లు స్పష్టము చేసిరి. భారతదేశము సంపూర్ణస్వపరిపాలనమును పొందుటకై పరిపూర్ణావకాశ మిచ్చుటకు నిశ్చయముతో నున్న ట్లే అందు పునః వివరింపబడినది. అందుచేత యుద్ధము ముగియగానే భారత స్వపరిపాలనము తప్పక యీయబడునని స్పష్టమగుచున్నది. ఆ పుడు నూత్నమార్గముల భారతదేశ జీవితమును యేర్పాటు జేయుటకును సాధ్యమగును. ఈ విధముగ స్పష్టముగా తెలిసినఅంశములను కాదని ప్రతిఘటించుచు భారత జాతీయవాదులు అవలంబించుపద్ధతులతో ప్రయోజనము లేదు. వాగ్దానము చేయబడినది. అది నెల్లించబడును అటువంటప్పుడు యుద్ధం జరుగుతుండగా భారతీయులు భారతప్రభుత్వ విధానంలో ప్రధానమైన మార్పులను పూర్తిగా చేయవలెనని కోరుట న్యాయమా? జపాను ప్రాన్యలోకంమీద పడి ఆధిపత్యాన్ని సంపాదించుకోకుండా రక్షించటానికి అమెరికా, వైశా, గ్రేటుబ్రిటను తమ బలమును శక్తినంతను ధారబోయుచుండగా యీ ప్రపంచయుద్ధ మధ్యమున నిది సాధ్యమగునా?

బ్రిటిషువారు పోతే

బ్రిటిషుప్రభుత్వం భారతదేశాన్ని విడిచిపోవలెననిన్ని, యెంత అల్లకల్లోలం యేర్పడ్డా భారతీయులు తమలో దాము తమకు గల విభేదాలను కుదుర్చుకోగలరనిన్ని గాంధిగారు చెపుతున్నారు. ఈ అల్లకల్లోలం అంటే అర్థమేమిటి? ఇపుడు భారతప్రభుత్వ చట్టప్రకారం జరుగుతున్న ప్రభుత్వం నెంటనే ఆగిపోతుంది. వైస్రాయి ఉండడు, కార్యనిర్వాహక సంఘం ఉండదు, అసెంబ్లీ ఉండదు, సివిలు సర్వీసు అధికారం ఉండదు. రాష్ట్రాల గవర్నర్లు పనిచేయరు. రాష్ట్రప్రభుత్వాలు, శాసనసభలుగూడా అంతే. శిస్తు వసూలు చేసే ప్రభుత్వం ఉండదు. ప్రభుత్వసేవ జేసేవారికి జీతాలివ్వటానికి డబ్బుండదు.

అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభ స్థాయిసంఘం

మహాత్ముని ప్రసంగం

బొంబాయి, ఆగస్టు 5:—

అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభ స్థాయిసంఘం యీనాళ్ల ధ్యాహ్నం బిర్లా భవనమున పండిత జవహర్‌లాలు నెహ్రూ గారి అధ్యక్షతను జరిగెను. పలు ప్రజామండలి అధ్యక్షులు సంస్థానాలనుండి ముఖ్యప్రముఖులు సభకు హాజరైరి.

మహాత్మాగాంధిగారు 45 నిమిషముల సేపు మాట్లాడుతూ కాంగ్రెసు నూతనోద్యమముపట్ల సంస్థానస్థులు కర్తవ్యమును విశదీకరించిచెప్పిరి. సర్దార్ పటేలవర్కర్లు అడిగిన ప్రశ్నలకు మహాత్ముడు సమాధానమిచ్చెను. స్థాయిసంఘము లేవు ఉదయమున మళ్లీ సమావేశమగును.

సంపూర్ణ స్వాతంత్ర్యం

(*)

యుద్ధానంతర మీయవలసిందే

బెర్ట్రాండు రసెలు సూచనలు

గాంధిజీ ఉద్యమవిమర్శ

న్యూయార్కు, ఆగస్టు 6:—

బెర్ట్రాండ్ రసెల్ న్యూయార్కు వైస్సుకు యిట్లా వ్రాస్తున్నాడు:—

నేను మున్ను ఇంగ్లాండులో వున్న ఇండియాలీగుకు అధ్యక్షుడుగానుంటిని. హిందూదేశ స్వాతంత్ర్య సంపాదనకొరకైన ఉద్యమాన్ని నేను చాలా సంవత్సరాలనుండి ప్రోత్సహిస్తున్నాను. కాని గాంధీయొక్క ప్రస్తుత విధానానికి నా అసమ్మతిని తెలుపుట నావిధి అని అనుకుంటాను.

హిందూదేశానికి స్వాతంత్ర్యము కావాలని నేను మనసా కోరుతున్నాను. కాని గాంధీయొక్క విధానము హిందూదేశ భాగ్యానికి తోడ్పడు తుందనుకుంటాను. యుద్ధము ముగిసినవెనుక బ్రిటిషు ప్రభుత్వము భారతదేశానికి కేవలము అధినివేశ స్వాతంత్ర్యము గాక పూర్ణ స్వాతంత్ర్యమే యిస్తుందని ఆశిస్తున్నాను.

అయితే వెంటనే సైనికావసరములకు యేమాత్రమును అడ్డు తగులనట్టి స్వాతంత్ర్యమును సైన్య విషయాలు తప్ప తక్కిన విషయాలకు సంబంధించిన దేశీయ స్వాతంత్ర్యమును-ఇండియాకు యివ్వాలని నేను కోరుతున్నాను.

ఆర్థనికయుద్ధపరిస్థితులలో చిక్కుకొన్న జాతులకు సంపూర్ణస్వాతంత్ర్య అవకాశము లేదు. ఇంగ్లాండు, ఆస్ట్రేలియా, అమెరికను సైన్యాలకు స్వాగతమిచ్చినవి. అట్లే ఇండియా గూడతనయొక్క శ్రేయస్సుకొరకే ప్రస్తుతం సైనికశక్తిత్యావున్న బ్రిటిషుపోతో దాను యుద్ధం జరుగుచున్నంత కాలమున్నూ సహింపవలె. చీనావారి సైనికసహాయము గూడ ప్రోత్సహించాలి. హిందూదేశానికి యీ బ్రిటిష్ సైనికాధిపత్యము యెంత దుర్భరంగా వుంటుందో నాకు బాగా తెలుసు. కాని మంచి అనుభవంత మయిన సైనికాధిపత్యము ప్రస్తుతం ఎంత యుపయోగకరమో తేలికగా తెలుసుకోవచ్చు. గాంధీయొక్క యుద్యమము మిత్రమండలియొక్క విజయాన్ని ఆటంకపరచగానిక్కి, ఒక్క భారతదేశాన్నే గాక చీనాను గూడాజపానుఆక్రమించడానికిన్ని ప్రోత్సహించబడింది. ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించినవారెవ్వరు గూడా ఇండియాకు గాని చైనాకు గాని స్నేహితులు గారు.

కష్టకాలము . . .

తెలివిగలవాడు తన కష్టకాలమున ఉపయోగపడుటకై ధనమును పెనుకవేయుచుండును. అతడు ముందు మేలు జరుగగలదను ఆశతో నుండడు.

నీవును అట్లే ఆరోగ్యవిషయమై తాత్సారము చేయకుము. దగ్గు ప్రారంభించిన వెంటనే గ్లెయికోడిన్ టెర్ప్ వసాకాను వాడుము.

అది అమోఘమగు శక్తితో వ్యాధి అంకురించిన తావులను, అనగా కంఠము, కంఠనాళములు, శ్వాసకోశములు మొదలగు తావులలో ఎచ్చటనైనను గల అంటుక్రిములను సంహరించి దగ్గును పూర్తిగా నిర్మూలించును.

ఎల్లపుడు యింటియందు ఒకసీసా యుంచుడు.

అలెంబిక్ కెమికల్ వర్క్సు, కంపెనీ, లిమిటెడ్, బరోడా.

అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగ్ యేజన్సీ, (మద్రాసు)
52, అలెంబుక్ రోడ్, మేల మెయ్యూర్, బెంగళ్లూరు.

A. L. 135.

నోటీసులు

బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితము.)

సామాను, పార్సిల్సు రవాణాల తగ్గింపు

బి. యన్. రైల్వేలోని స్టేషన్లలో సామాను, పార్సిల్సు బుక్కింగులకు, దిగువ నియమములు వెంటనే అమలుపర్చబడును. ఈ నియమములు, మిలిటరి, అత్యవసరమగు ప్రభుత్వసరకులకు వర్తించవు.

1. సామాను :

(a) ప్రయాణీకునియొక్క దుస్తులు, ఆతనికి అవసరమగు అన్నిరకములను సామానులు లగేజిగా పరిగణింపబడును. ఈ రకమునకు చెందని యితరవస్తువులు సామానుగా బుక్ చేయబడవు.

(b) ఒక్కొక్క ప్రయాణీకునకు సామాను టికెట్లయొక్క తరగతులనుబట్టి దిగువ తెల్పిన గరిష్టప్రమాణమును మించగూడదు.

తరగతి.	ఒక్కొక్కటికెట్టుతో అనుమతింపబడు సామానుయొక్క గరిష్టప్రమాణం.
1-వ తరగతి	6 మణుగులు
2-వ ,,	4 ,,
ఇంటరు ,,	3 ,,
3-వ ,,	2½ ,,

(c) గరిష్టతూకమునందు యిదివరకు ఉచితముగా వదలివేయునది కూడ చేర్చబడును. అంతేగాక యిదివరలో తూకము వేయకుండా ఉచితముగా వదలివేయబడుచున్న, పరుపుచుట్ట, టిఫిన్ బుట్టలు, చిన్న ఐస్‌పెట్టెలు, చేతిసంచులు లేక ఎటాచ్‌కేసులు, చేతికర్రలు, గొడుగులు, తినుబండారములు, ఆహారపదార్థములు కూడ గరిష్టతూకమునందు చేర్చబడును.

(d) (i) అందువల్ల ప్రయాణీకులు తీసుకొనిపోవు సామానులోని అన్ని అయిటంలు తూచబడును. ఉచితముగా వదలివేయుదానికంటె యెక్కువ తూకముండినచో, ఆ యెక్కువతూకమునకు చార్జీ చేయబడును.

(ii) మొత్తము తూకము గరిష్టప్రమాణముకన్న యెక్కువ యుండిన, తూకము తగ్గించువరకు బుక్ చేయబడదు.

2. పార్సిల్సు :

(a) ప్యాసింజరు ట్రెయినులో, రెండు మణుగులకు యెక్కువ తూగు ప్యాకేజి లేవియు బుక్కింగునకు అనుమతింపబడవు.

(b) ప్యాసింజరు ట్రెయినులో ఖాళీ పీపాలు, డ్రమ్ములు, పెట్రోలుడబ్బాలు, గ్యాస్ సిలెండర్లు, చెక్కలలో బిగించబడిన సైకిళ్లు, గుడ్లలు, తోలుడబ్బాలు, బుక్కింగునకు అనుమతింపబడవు.

(c) తూకముప్రకారము చార్జీ చేయబడు స్థూలమైన సామానులు ప్యాసింజరు ట్రెయినులో బుక్కింగునకు అనుమతింపబడవు.

(d) కన్‌సైనరుకు పార్సిలు రూపమున దినమునకు 10 కన్‌సైనుమెంటులకన్న యెక్కువ బుక్కింగునకు అంగీకరింపబడవు.

(e) ప్రతి కన్‌సైన్‌మెంటులోను పది ప్యాకేజీలకన్న ఎక్కువ యుండగూడదు.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మానేజరు.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 11287 of 1930
యి. పి. నెం. 5405 ఆఫ్ 1941

వాది:—వలిశెట్టి వెంకట్రాయులుచెట్టి, మారు వెంకట్రాయచెట్టితరపున ఆఫీషియల్ ఆసైనీ ఆఫ్ మద్రాసు.

ప్రతివాదులు:—(1) పోరుతు సుబ్బయ్య చెట్టి (2) గాజులు నరసింహులు చెట్టి.

పై దావాలో 2-వ ప్రతివాదికి యిదుమూలమున తెలియజేయునదేమనగా, పాలింగూర్ డిస్ట్రిక్టు మునసబు కోర్టుకు డిక్రీ ట్రాన్సుమిషన్ చేయవలసినదిగా యాజ్ఞిప్యమును దాఖలుచేయబడినది. సదరు ట్రాన్సుమిషన్ దరఖాస్తు యొక్క విచారణ త్యాగరాయ నగరులోని మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు రిజిస్ట్రారుగారి యెదుట 7-8-1942 మధ్యాహ్నము 2-30 గంటలకు జరుగును. కాబట్టి ఆ రోజున నీవు కోర్టులో హాజరు కావలెను. లేనియెడల విషయము నీ పరోక్షముగా పరిష్కరింపబడును.

(సం) వి. త్యాగరాజన్,
ఆఫీషియల్ ఆసైనీ ఆఫ్ మద్రాసు, వాది.

నెరసిన వెంట్రుక లుండవు

రంగు వేయుటవలన కాదు, నిరపాయకరమగు మూలికాయుర్వేద సువాసననూనె వెంట్రుకలకు సహజమైన నలుపురంగు శాశ్వతముగా చేకూర్చును. నమ్మకములేనిచో డబ్బువాపసు గ్యారంటీ తీసుకొనుడు. కొద్దిగా నెరసినవారికి అనుకూలించు సీసా ఖరీదు రు 2/8/- అంతా నెరసినవారికి రు. 4/- ఆంగ్లమున వ్రాయుడు. మరా: మెడదుకు, కండ్లకు టానిక్‌గా పనిచేయును.

SANKATHARAN OUSHADHALOY
No. 32 P. O. Katrisarai (Gaya.)

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి
1942 సం॥ ఆగస్టు 7 శుక్రవారం
శు॥ ఏ రా 12-0 మృ పూర్తి వర్జ్యం ప 10-38 మొ 12-25 కు.
బ॥ ద్వాదశి ఆగస్టు 8 శనివారం
శ॥ ద్వా రా 2-3 మృ ఉ 7-3 వర్జ్యం సా 4-21 మొ 6-8 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ ఆగస్టు 6 తేది
గురువారము

కార్యసంఘ నిర్ణయము

జాతీయోపసంఘమువారి ఆమోదార్థము, కార్యసంఘమువారు నిన్న గావించిన తీర్మానము, ప్రపంచచారిత్రమున సుప్రసిద్ధమై వెలయగలదు. భారతస్వాతంత్ర్య సమస్యకేగాక నేటి మహాసంగ్రామమునకు గల మూలకారణములను, తొలగించి, ప్రపంచమున సుస్థిరమగు శాంతిస్థాపన కవసరమగు కార్యవిధానము గూడ, ఈ తీర్మానమున స్పష్టముగ సూచింపబడినది. బలవంతము లగు కొన్నిజాతులు ఇపుడు, దుర్బలములగు ఇతరజాతులపై ఆధిపత్యమును నెలకొల్పుకొని, స్వలాభముకొరకు వాని నుపయోగించుకొనుచుండుటచే, ప్రపంచసంగ్రామములు సంభవించుచున్న వను విషయము నంగీకరింపనివారుండరు. ప్రపంచమున నిజమగుశాంతి యేర్పడవలె ననినయెడల, నేటిసామ్రాజ్య దేశములు, పాలిత దేశములపై ముందు తమ అధికారమును వదలుకొని, అట్టిజాతుల స్వాతంత్ర్యము నంగీకరింపవలెను. శత్రువులచే నాక్రమింపబడిన బర్మా, మలయా, డచ్చి యిండియా, ఫిలిప్పిను దీవులపై నింకను ఆశాదృక్కుల ప్రసరింపజేయుచు, ఆదేశములలో తిరిగి తమ ఆధిపత్యమును నెలకొల్పుకొనుటకు మాత్రమే, శత్రుదేశముల నోడింపవలెనని కోరువారి కిది ఆశాభంగము గల్గింప వచ్చును. కాని, మిత్రదేశములందలి సామ్రాజ్యకాంక్షులు పాపభూయిష్ఠము లగు తమ ఆశల వదలుకొననంతవరకు, మిత్రమండలి సంకల్పములకు ధర్మబలము చేకూరజాలదు. అందుచే కాంగ్రెసు కార్యసంఘమువారిపుడు బ్రిటను భారతస్వాతంత్ర్యము నంగీకరించుటయె గాక ఆసియా, ఆఫ్రికాదేశముల కన్నిటికిని గూడ స్వాతంత్ర్యము నొసగవలసిన దని మిత్రమండలిని కోరుచున్నది.

తమ పోరాటమునకు ధర్మబలమును సమకూర్చుకొనుటకే గాక, యుద్ధరంగములయందు సైనిక విజయముల సాధించుకొనుటకు గూడ, బ్రిటను అమెరికాలు, భారతదేశమునకు వెంటనే స్వాతంత్ర్యము నొసగవలసియున్నది. కార్యసంఘమువారు తమ తీర్మానమున సూచించినటుల— స్వతంత్రభారత ప్రభుత్వ మేర్పడిననే తప్ప—ప్రజలయందు సంగ్రామోత్సాహముగాని, శత్రుల నిరోధింపవలెనను గాఢమగు వాంఛగాని యేర్పడజాలదు. బ్రిటను స్వాతంత్ర్యమును నిరాకరించుచున్న కొలది యుద్ధప్రయత్నములయెడల భారతీయుల యుత్సాహము సన్నగిల్లుట సహజము.

బ్రిటిషు ప్రభుత్వము భారతదేశమునకు స్వాతంత్ర్యము నొసగునో, స్వతంత్ర భారతప్రభుత్వము మిత్రమండలియందు జేరి, ఫాసిజము, నాజీజము మొదలగు సామ్రాజ్యతత్వ రూపాంతరముల నన్నిటిని ప్రతిఘటించుటకు సిద్ధముగ నుండు ననికార్యసంఘము వారి పుడుమరింత స్పష్టపరచిరి. దీనివలన, స్వతంత్ర భారత ప్రభుత్వము జపాను మొదలగు అక్షరాజ్యమండలితో వేరుగ ఒడంబడిక చేసుకొని సంగ్రామమునుండి వైదొలగునను, నిరాధారమగు అనుమానములకును, ఆరోపణలకును ఎట్టి అవకాశమును లేకుండ చేసిరి.

కార్యసంఘమువారి సందర్భమున, భావిభారతరాజ్యాంగమును గురించి తమ యుద్దేశములగూడ ప్రకటించియుండుట ప్రశంసనీయము. దీనివలన దేశమునందలి ముస్లింలీగు వంటి సంస్థల "అనుమానములు" చాలవరకు తొలగనచ్చును. భావి రాజ్యాంగము "ఫెడరలు" రూపమున నుండు ననియు, రాష్ట్రములకు విశాలమగు స్వపరిపాలనాధికారము లొసగబడు ననియు, అనిర్వచితములగు అధికారము లన్నియు గూడ రాష్ట్రీయ ప్రభుత్వములకే యుండు ననియు కార్యసంఘమువారు సూచించిరి. దీనివలన రాష్ట్రములకు ఇంచుమించు పూర్తియగు స్వపరిపాలనాధికార మేర్పడును. జిన్నాగారు, రౌండుటేబిలు సమావేశమున, ముస్లిములతరపున కోరినది గూడ నిదియే. లాహోరుసమావేశమున పాకిస్థాన్‌సూచనను దెచ్చిన ముస్లింలీగు ప్రధాననాయకులలో నొకరగు సర్ సికందర్ హయత్ ఖాన్‌గారుగూడ, ఇట్టి రాజ్యాంగము మహమ్మదీయాశయములపూర్తిగ సంతృప్తిపరచునని ప్రకటించి యుండిరి. అందుచే—జిన్నాగారికి, రాజీతలంపులుగాని, భారతదేశమునకు స్వాతంత్ర్యమును సంపాదింపవలెనను వాంఛగాని ఏమాత్రమున్నను,—ఇక కాంగ్రెసుతో సమాధానము కుదుర్చుకొని, దేశస్వాతంత్ర్యమునకు కృషి సల్పుట కెట్టి ఆక్షేపణయు నుండరాదు. భావిరాజ్యాంగమున కేవలము ఆస్తిపరులకేకాక, నిజమగు అధికార మంతయు కార్మిక కర్షక తరగతులయందే యుండు ననియు గూడ నిర్వచించిరి. ఈ దేశమునందలి కార్మిక కర్షకుల భవితవ్యమునకు కాంగ్రెసువిజయ మెంత అవసరమో, కార్మికనాయకులును కమ్యూనిస్టులును గూడ ఇక గమనించవచ్చును. ఈ తీర్మాన ఫలితముగ, దేశమునందన్నిపక్షముల వారును కలసి స్వాతంత్ర్యసాధనకు కృషిసల్పుటకు వీలగునని ఆశించెదము.

కార్యసంఘమువారు వాగ్దాతీర్మానమున గావించిన విజ్ఞప్తిక, బ్రిటను—అమెరికాలు ఎట్టి అనుకూలసమాధానమొసగకుండుటయె గాక, భారతస్వాతంత్ర్యముపై తీవ్రమగు ప్రతికూలప్రచారమును సాగించుటకు ప్రారంభించినవి. సంగ్రామమేమైనను సరియే, శక్తి యున్నంతవరకు, భారతదేశముపై ఆధిపత్యమును ఏమాత్రమును వదలుకొనరాదని ఆంగ్ల అమెరికాదేశములు తలంచుచున్న వను విషయ మాప్రచారము వలన వెల్లడి యగుచున్నది. అట్టి స్థితిలో కాంగ్రెసు, స్వాతంత్ర్యపోరాటమును సాగించుటకు పూర్వము మరల నీదేశములకు విజ్ఞప్తిగావించకున్నను తప్పుగాదు. అయినను, కార్యసంఘమువారు, తుదిసారి మరల బ్రిటను—అమెరికాలకు విజ్ఞప్తిచేసిరి.

ఈ తుది ప్రయత్నమును గూడ, తాము కాలితో తన్నివైచుచో, సంభవించు ఫలితములకు బ్రిటను—అమెరికా ప్రభుత్వములే బాధ్యత వహించవలసియుండును.

ఈజిప్టు :

బ్రిటిషు ఫిరంగుల విజృంభణము

అలామీన్ ప్రాంత విశేషము

గ్రీసునుండి జర్మనులకు సప్లయిలు వచ్చుచున్నవి

కెయిరో, ఆగస్టు 5:—

బ్రిటిషుప్రకటనలో ఇట్లు కలదు:—

"ఈజిప్టులో అలామీన్ ప్రాంతము యొక్క మధ్యభాగములోను ఉత్తరభాగములోను ఉభయపక్షములు దూరమునుండి ఫిరంగులు ప్రయోగించి కొలదిరోజులుగా సెలకొనుచున్న నిశ్శబ్దతకు భంగము కలిగించెను.

బ్రిటిషు గస్తీసైనికదళములు చురుకుగా పనిచేయుచున్నవి.

జర్మనులకు సప్లయిలు

కెయిరో, ఆగస్టు 5:—

గ్రీసులో సుమారు 200 సప్లయివిమానములు జర్మనులకున్నవి. వాటివీద ఆహారపదార్థములెక్కించి ఈజిప్టుకు పంపుచున్నారని టర్కీనుండి వచ్చినవార్తలవల్ల తెలిసినది. ఈ విమానములు చాలా కాపుదలతోగాని బయలుదేరుటలేదు.

బ్రిటిషువిమాన సంరంభము

బ్రిటిషువిమానము అలామీన్ ప్రాంత మధ్యభాగములోని శత్రుసాయుధ మోటారు శకటములను టాంకులను బాంబులువేసి పిండిచేసెను.

బార్డియాదగ్గర యుద్ధనావల రక్షణగల మూడుశత్రునావలకు బాంబుదెబ్బలు తగిలెను. ఈజిప్టుకోస్తామీదుగా సముద్రములో సంచరించు జర్మను సప్లయిబోట్లు అనేకము దెబ్బతినెను. వాటిలో నాలుగుమునిగినవి.

బ్రిటిషు ఫిరంగుల శ్రేష్ఠత

టాంకువిధ్వంసక ఫిరంగులపంక్తి యొకటి ఇంతవరకు 62 జర్మనుటాంకులను మట్టుపెట్టినది. మైలుదూరమునుండి గురిపెట్టి ఈ ఫిరంగులు ప్రయోగించిన గుండ్లుటాంకును తునకలుచేయకలుగుచున్నవి.

గెస్టాపోఉద్యోగుల మారణము

యుగోస్లేవియనుల తిరుగుబాటు

కెయిరో, ఆగస్టు 5:—

యుగోస్లేవియాలో ప్రజలను 700 మందిని జర్మనులు చంపినందుకు ప్రజలు తిరుగబడి జర్మను రహస్యపోలీసుదళమగు గెస్టాపోలోని ప్రముఖులను జర్మను సైనికాధికారులను చాలామందిని సంహరించిరి.

భారతదేశ సమస్య

కార్మికపక్షవైఖరి

లండను, ఆగస్టు 5:—

బ్రిటిషు పార్లమెంటు సభా రూటరు విలేఖరి యిట్లు తెలియజేయుచున్నాడు:-

బొంబాయిలో అ. భా. కాంగ్రెసుకమిటీ సమావేశము జరుగుచుండగా ఇంగ్లాండులోని కార్మిక పక్షమువారు తొందరపడి ఏ విధమైన అభిప్రాయ ప్రకటనయున్ను చేయదలచుకోలేదు. ఏ విధమైన తీవ్రప్రతిక్రియలున్ను జరుపబడకేరవని యనుకొనుచున్నారు. ఒక అభిప్రాయప్రకటనను చేయుట అవసరమని తోచినవెంటనే అట్టి ప్రకటనను చేయుటకు పార్లమెంటులోని కార్మిక పక్షములోని ఇండియా వ్యవహార కమిటీవారికి అధికారము సంగబడెను. కార్మికపక్ష సభ్యులు కొందరు కాండుటేబిలు సభ జరుపుట మంచిదనుచున్నారు. ఇండియాలో తీవ్రముగా కార్యక్రమము ఏదైనా సాగినయెడల, పార్లమెంటును యీ సెలవుదినములలో సైనప్పటికి జరూరుగా సమావేశపరచవలసినదిగా కార్మికపక్షసభ్యులు కోరదలంచిరి.

మద్రాసు క్రిస్టియను కాలేజి

7-8-42 తేదీ శుక్రవారం సాయంకాలం 5 గంటలకు మద్రాసు క్రిస్టియను కాలేజీ (తాంబరం) ఆంగ్రభాషాధ్యక్షురాలు శ్రీమతి సుమ్మిడిదల దుర్గాంబాయమ్మ (ఆంధ్రమహాసభ స్త్రీల శాఖ కార్యదర్శిని) యం. ఎ. బి. యల్. గారిచే నొసగబడును. పన్చయ్యప్ప కాలేజీ తెనుగుపండితులను యం. రామానుజులు నాయుడుగారు సభాధ్యక్షత వహించెదరు.

ఈ తుది ప్రయత్నమును గూడ, తాము కాలితో తన్నివైచుచో, సంభవించు ఫలితములకు బ్రిటను—అమెరికా ప్రభుత్వములే బాధ్యత వహించవలసియుండును.

భారతప్రభుత్వప్రకటనపై వ్యాఖ్యలు

స్వతంత్ర భారతదేశం యుద్ధకార్యములకు తోడ్పడగలదు

బ్రిటిషు కర్తవ్య నిరూపణ

మాంచెస్టరు గార్డియను పత్రిక

లండను, ఆగస్టు 5:—

ఇండియా గవర్నమెంటువారు కాంగ్రెసు తీర్మాన చర్చలను కొన్నింటిని ప్రకటించిరి. ఇటీవల గాంధీగారున్ను పండిత నెహ్రూగారున్ను అనేక విషయాలు చెప్పియున్నారు. ఇవి అన్నియు ఎట్లున్నను, భారతదేశ యుద్ధకార్యములలో మనము తోడ్పడునట్లుగా చేయవలసిన విధి మనయందున్నది. పై సందర్భములవల్ల మన కర్తవ్యమును మనము విస్మరించుటకు వీలులేదు.

స్వతంత్ర భారతదేశము శత్రువులను ఓడించుటకు మనస్ఫూర్తిగా మిత్రరాజ్యాలతో యేకీభవించగలదని మొన్ననీ మధ్య నెహ్రూగారు ఇండియాలోనున్న మా పత్రికావిలేఖరితో చెప్పెను. కాని ఇండియా గవర్నమెంటువారు ప్రకటించిన కాగితమునుబట్టి కాంగ్రెసు ప్రముఖులలో అభిప్రాయభేదములున్నట్లుగా కన్పించుచున్నది. ముస్లింలీగువారు యుద్ధానికి సహాయంచేయుటకు సిద్ధంగానే ఉన్నారు. కాంగ్రెసు సభలోకూడా కొందరు స్వతంత్రాభిప్రాయులై గవర్నమెంటుకు సహాయం చేయుటకు సంసిద్ధులుగా నున్నారు. కాని, ఇండియా గవర్నమెంటువారే వారి నందరిని ఆకర్షించుటకున్ను సంతృప్తిపరచుటకున్ను కొంతవరకు కృషిచేయవలెను. భారతీయులు నిరాకరించిన బ్రిటిష్ వాగ్దానము లింకను యథాతథముగానే ఉన్నవి.

డెయిలీహెరాల్డు పత్రిక

అలహాబాదులోని కాంగ్రెసు పార్టీవారి ఆఫీసులను ఆకస్మికంగా సోదా చేయవలసినంత అనుమానం గవర్నమెంటుకు ఎందుకు కలిగెంది? సోదా చేసినప్పటికి ఆ కాగితములను యీ ముహూర్తములోనే గవర్నమెంటు వెల్లడి చేయవలెనా?

గాంధీజీ ఎప్పుడున్ను సౌమ్యంగా శాంతంగా వ్యవహారపరిష్కారము చేయగోరేవాడు. జపానువారు ఇండియామీదకు రాకుండా జపానువారికి నచ్చజెప్పగలనని గాంధీజీయొక్క నమ్మకం,-వైస్రాలో నుంచికూడ జపానువారు తొలగిపోవునట్లుగా జపానకు బోధించగలనని గాంధీజీ నమ్మకం ఇది వింతవిషయముగా తోచవచ్చును. కాని గాంధీజీ నోటివెంట అవి వచ్చినప్పుడుఎంత విపరీతవిషయాలు కావు. జపానువారితో సమాధానమునకై రాయబారములను గాంధీజీ జరుపక పోవుటయే విపరీత విషయముగా నుండగలదు. నరహత్యలు చేసేవాళ్లతో కూడా అటువంటి శాంతిప్రియుడు సౌమ్యంగానే సంప్రతిస్తాడు. దేశములోని వివిధపక్షములను ఒక రౌండుటేబిలు సభలో సమావేశపరచవలెనని మితవాదనాయకులను సర్వులూ ప్రయత్నించుచున్నారు. భారతదేశ రాజ్యాంగ వివాదములు విషమించుచున్నవి. ఈ సమయంలోనే గవర్నమెంటువారు కాంగ్రెసువారి అలహాబాదు తీర్మానములు వగైరాలను కొన్నింటిని అక్కడక్కడ ముక్కలు ముక్కలుగా తీసి గవర్నమెంటువారి వ్యాఖ్యానంతోసహా ప్రకటించుటవల్ల కాంగ్రెసు నాయకులకు మరింత రోషావేశములను రెట్టింపజేయుటయగును. గాంధీగారి ఊహాధోరణి కేవలం అలౌక్యంగానే ఉండవచ్చును. కాని, భారతీయులకు యిష్టమున్నను లేకున్నను, భారతదేశపు మిత్రులుగా కాకపోయినను, భారతదేశాన్ని రక్షించుటకై బ్రిటిషు పోరాడవలంచి యున్నప్పుడు భారతీయనాయకులతో సమాధానమేర్పడుటకు బ్రిటిష్‌వారు కొంతవరకైనా ఎందుకు ప్రయత్నించరు? బ్రిటిషువారు వెంటనే ఇండియానుంచి తొలగిపోవలెనని కాంగ్రెసు మహాప్రభువారు చేయునట్టి తీర్మానమును మేము ఆమోదింపజాలము. లేదా దేశములో సత్యాగ్రహం సాగిస్తే అది కూడా ఆమోదింపజాలము. కాని ఉభయపక్షముల వారును మరొక క్రొత్త రాజీపద్ధతి ఆలోచించి నిర్ణయించవలెను.

చైనాలోని ఇంగ్లీషుపత్రిక

చుంకింగు, ఆగస్టు 5:—

చైనాలో సేవను హెరాల్డుఅను ఇంగ్లీషు పత్రిక ఒక్కటేకలదు. ఆపత్రిక యిట్లు వ్రాసెను.

మిత్రరాజ్యాలు గెలిచిన విమ్మటనే ఇండియాకు స్వాతంత్ర్యమివ్వబడునని బ్రిటిషువారు వాగ్దానము చేసియున్నారు. ఈయుద్ధములో భారతీయులు మనస్ఫూర్తిగా తోడ్పడవలెనేతప్ప మిత్రరాజ్యాలకు విజయము చేకూరజాలదు. కనుక, బ్రిటిషు గవర్నమెంటున్ను, భారతీయ నాయకులున్ను పరస్పర సద్భావ సామరస్యముతో నిష్కపటంగా ప్రవర్తించి వ్యవహార పరిష్కారము చేయవలెను.

డా॥ పట్టాభిగారి అభిప్రాయం

(ప్రత్యేకవిలేఖరి)

బొంబాయి, ఆగస్టు 5:—

మా ప్రత్యేకవిలేఖరి బొంబాయిలో డా॥ పట్టాభిగారిని కలిసికొని ఇండియా గవర్నమెంటువారు ప్రచురించిన కాంగ్రెసువర్కింగు కమిటివారి అలహాబాదు తీర్మానచర్చల విషయమై మీ యభిప్రాయమేమిటి యని ప్రశ్నించెను. పట్టాభిగారిట్లు చెప్పిరి.

అలహాబాదులో కాంగ్రెసు వర్కింగు కమిటీ కొన్నిదినములవరకు సమావేశమై చేసినచర్చలన్నింటిని కొలదికాలములలో పత్రికలయందు గవర్నమెంటు ప్రకటించిరి. రాజకీయ వ్యవహార విషయ పరిజ్ఞానము కించిత్తు కలవాని కైనా అంతటి దీర్ఘవ్యవహార చర్చలను అంతక్లుప్తంగా ప్రకటించుట సరియైన ప్రమాణం కాజాలదని బోధపడగలదు.

శుద్ధి చేయబడని ఖనిజ మృత్తికకున్ను, కరగించి శుద్ధిచేసిన లోహమునకున్ను ఎంత భేదం కలదో, ముడిపదార్థమునకున్ను యంత్రంలో తయారైన సరకునకున్ను ఎంత భేదం ఉన్నదో, అవక్వమైన చర్చలకున్ను, అంత్య నిర్ణయములకున్ను అంత భేదం కలదని ఇండియా గవర్నమెంటువారు గ్రహించలేక పోయికారా అని ప్రశ్నింపగా పట్టాభిగారిట్లు చెప్పిరి.

కష్టసమయంలో మనస్సుకలవరమై పోతుంది. విచక్షణా పరజ్ఞానం మందగిస్తుంది. జర్మనులకు ముందువైపునను వెనుకవైపునను కూడా ఎదిరించి పోరాడ గల బ్రిటిష్‌వారికి, కాంగ్రెసుతో పోరాడుటకు తగినన్ని ఫిరంగులూ, మందుగుండు సామానూ కలవు. అయితే పరుబలంకంటె, ఆత్మబలం యెక్కువ ప్రబలమైనదనియు, హింసకంటె అహింసా ప్రభావమే యెక్కువైనదనియు, అసత్యమునకంటె సత్యము యెక్కువ ఘాటిగా పనిచేయుననియు వారికి బెదరుపుట్టినదనే తప్ప, కాంగ్రెసుతో పోరాడుటకు బ్రిటిషువారికి ఆయుధాలు కొరతలేదు.

స్టేట్సుమను పత్రిక

కలకత్తా, ఆగస్టు 5:—

ఇండియాగవర్నమెంటువారు చేసిన ప్రకటనవల్ల మరుగుపడియున్న విషయాలలో సందేహములు తొలగిపోయినవి. అరాజకము సంక్షోభము కల్గించగలశక్తి గాంధీజీకి యెక్కువగా కలదు. సైనిక వ్యవహారములలో కూడా, గాంధీజీ శౌర్యము కలుగజేసికొన యత్నించుట పెనుభూతమైన ప్రమాదముగా నున్నది.

స్టార్ ఆఫ్ ఇండియా

మస్లిలీగువారి పత్రికయైన స్టార్ ఆఫ్ యిండియా యిట్లు వ్రాయుచున్నది.

గవర్నమెంటుచేసిన ప్రకటనవల్ల గవర్నమెంటువారు ఏమీచేయలేకుండా ఉన్నారని తెలియజేసికొనినట్లయినది. ప్రజలకు యుద్ధసంకల్పంకూడా అందువల్ల క్షీణించగలదు. భారతీయ సైనికులకుకూడా నిరుత్సాహం కలుగగలదు.

మార్నింగు న్యూసు

మార్నింగునూస్యూసు అను మహమ్మదీయ పత్రిక యిట్లు వ్రాసెను:—

గవర్నమెంటువారు వెల్లడిచేసిన విషయాలకు గవర్నమెంటువారిని అభినందించుట చాలా కష్టము. ఇండియా డిఫెన్సు ఆక్టుప్రకారంగా అటువంటి వర్కింగుకమిటీ చర్చలను ప్రకటించరాదు. పరిపాలనా ధర్మముకాదు. ప్రయివేటుగా మాట్లాడుకున్న విషయములను ప్రకటిస్తే ప్రజలిక ఏవిషయములను చర్చించుటకే వీలులేదు.

శ్రీ ఆణేగార్కి విందు

వెన్నపూసి, ఆగస్టు 6 -

సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీరాయపేట వారు నిన్న సాయంత్రం ఆణేగార్కి అల్పాహారవిందు చేశారు. శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అట్లాంటిక్ ప్రజాలిక వచ్చినా కవలస రాజ్యధర్మకర్తృత్వం పోవందున గట్టిస్తా, ఆణేగారు పలు సప్రజలకు చేస్తూన్న, సేవను ప్రశంసించారు

ఆణేగారు మాట్లాడుతూ అధికారుల నివేదికలువచ్చేవరకు భారతీయులు బ్రామలయూలనుంచి సంపటంలో విచక్షణ జరిగినదంటే మనదేశస్థులు ఎల్లప్పుడూన్నే హృదయ్యకముగా లేరనీ, బావా, సింహళంచేశాలలో భారతీయులను సరిగా చూచునపుడు భారతప్రభుత్వంగ్రీతకర్యమైకొన్నారనీ, యుద్ధకార్యాలలో రాష్ట్రప్రభుత్వాలు నిమగ్నమైయుండటంవల్ల రక్షణార్థులకు వెంటనే సహాయం జరగకపోవచ్చుననీ, భారతదేశం నాలుగుస్థంభాలకు నలుగురు ఆక్షేప్తగ్గను నియమించమన్నామనియూ, వారు రక్షణార్థులమస్థల మాడిసలరనియూ ఆయకు చేతపై సంతియు చేయుచున్నామనిరి

శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారి వందనాలతో సభ ముగిసింది.

కాంగ్రెసుతో సమాధానపడండి

జిన్నాగారికి డా॥ సయ్యద్ అబ్దుల్‌లతీఫు గారి సందేశం

హైదరాబాదు, ఆగస్టు 5:—

డా॥ సయ్యదు అబ్దుల్ లతీఫు గారు అసోసియేటెడ్ ప్రెసు ద్వారా ఒక ప్రకటన చేస్తూ గాంధిజీపట్ల జిన్నాగారి వైఖరిని విమర్శించి, ముస్లింలీగు కాంగ్రెసుతోను యితర పక్షములతోను యేకమై గాంధిజీ తలపెట్టిన ఉద్యమంతో అవసరము లేకుండానే జెంటనే క్రిప్సుసూచనలు మారేటట్లు చేయవలెననికోరుచున్నారు. కాంగ్రెసు ఇండియానుంచి బ్రిటిషు అధికారం వెంటనే తొలగిపోవాలని కోరుకున్నదంటే అర్థంవెంటనే క్రిప్సుసూచనలు కొన్ని సందర్భాలలో మారాలనిన్ని, వైస్రాయి కార్యనిర్వాహక సభ్యులమూట ప్రకారం నడుచుకోవలెననిన్ని, ఇండియనుడిఫెన్సు సభ్యునకు దేశరక్షణవిధానంలో యెక్కువ అధికారం వుండవలెననిన్ని తప్పవేలేదు. బ్రిటిషుప్రభుత్వం యిప్పటికిన్ని వివిధ పక్షనాయకులు సమావేశమై యేకంగా ఒకసూచన జేయాలనేటట్లయితే అ. భా. కాం. సంఘం అటువంటిసమావేశం జరిగేటట్లు చూడాలి. ప్రభుత్వంతో రాయబారాలకు భంగంకలుగకుండా చేయాలి. ముందు కాంగ్రెసు లీసుఒక సమాధానమార్గానికి రావలెను. కాంగ్రెసు అధ్యక్షుడు, గాంధి, జిన్నాతో చర్చించి సమాధానము చేసుకోటానికి సిద్ధంగా ఉన్నా ఆయన గాంధినే దూషించటం మొదలు పెట్టెను. యుద్ధసమయంలోనైనా కాంగ్రెసుతో సమాధానంచేసుకొని జపాను వెంటపడ్తే పోరాడటానికి మిత్రమండలితోచేరి సిద్ధంగాఉండవలెనని జిన్నాగారిని కోరుచున్నాను.

కావలెను

బోర్డుహైస్కూళ్లలో విద్యార్థులకు హార్టికల్చరలు (తోటపని) నేర్పుటకు గాను, అర్హతగల ఉపాధ్యాయులు కావలయును. వారి సర్టిఫికెట్టులు, వయస్సు మొదలగు వివరములతో దరఖాస్తులు తూర్పుగోదావరిజిల్లా బోర్డు ప్రెసిడెంటుగారికి ది 15-8-1942 తేదీలోపున పంపవలెను. జీతము నెల 1-కి రు. 30-2/b-E0. పూర్వానుభవముండుట మేలు.

కాకినాడ, 1-8-1942 } మ. పల్లంరాజు, జిల్లాబోర్డు ప్రెసిడెంటు.

మైసూరుసంస్థానం, ఆంధ్రా, దత్తమండలములకు ఆర్డనెన్సు జర్లు, ప్రత్యేక ఏజంట్లు కావలెను. వివరములతో దరఖాస్తు చేసుకొనుడు. నవభారత్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 428, బొంబాయి.

నోటీసు

కనిగిరి డి॥ ము॥ కోర్టు
O. P. 28/42

పిటిషనరు:—జవ్వాజి వెంకమ్మ,

ప్రతిపక్షనరు తనభర్త అయిన లేటు జవ్వాజి వెంచు బసవయ్య యెస్టేటుకు రావలసిన బాకీలు రాబట్టుకొనుటకు తనకు వార్సు సర్టిఫికేటు దయచేయించుమని పిటిషన్ దాఖలుచేసినందుకు ఆక్షేపణలు తెలుపుకొను నిమిత్తం 2-9-42 తేదీకి వాయిదా వేసినారు. ఆక్షేపించువారు వాయిదారోజు కోర్టులో తెలుపుకోవలెను.

సి. కృష్ణారావు, బి. ఎ. బి. ఎల్.
క్లిడరు.

మదరాసు అండ్ సదరన్ మహారాటా రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితము)

మద్రాసు సెంట్రల్ స్టేషను సైకిల్ స్టాండువద్ద రుసుము వసూలుచేసికొనుటకు టెండర్లు

మద్రాసు సెంట్రల్ స్టేషను సైకిల్ స్టాండువద్ద, 1942 సం॥ అక్టోబరు 1-వ తేదీ నుండి 1943 సం॥ సెప్టెంబరు 30-వ తేదీ వరకు ఒక సంవత్సరము రుసుమును వసూలు చేసికొనుటకుగాను, పార్కు టౌను ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే, చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు గారిచే, ది 1942 సెప్టెంబరు 17-వ తేదీ గురువారం మధ్యాహ్నము 12 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును.

2. ఒక్కొక్క సైకిలునకు ఆరుపైసలుకంటె ఎక్కువ రుసుమును వసూలుచేయరూదు.

3. హెచ్చు టెండరు గాని లేదా యే యితర టెండరును గాని అంగీకరించవలసిన బాధ్యత కంపెనీవారికి లేదు.

4 టెండరు ఫారములు, షరతులు మద్రాసు చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు, డిస్ట్రిక్టు ట్రాన్సు పోర్టుమేనేజరు సూపరింటె

కార్యసంఘతీర్మానము

(1-వ పేజి తరువాయి)

తీయులు విజయము నిమిత్తము వుపయోగిస్తారు. ఇప్పుడు పరాధీనస్థితిలోవున్న అన్ని దేశములవారున్ను ఇండియా దేశము వారున్నూకూడా మిత్రమండలికి ప్రపంచములో నైతిక, పారమార్థికవిషయములలో నాయకత్వమునిస్తారు. ఇండియా దేశము అస్వతంత్రముగా వున్నంతకాలమున్నూ యీ దేశము బ్రిటిషువారి సామ్రాజ్య కాంక్షకు ప్రత్యక్ష నిదర్శనముగానే వుంటుంది ఈ సామ్రాజ్యకాంక్ష అనే అంటువ్యాధి మిత్రమండలిలోని యితరదేశాలకుకూడా హానికలిగిస్తుంది. గనుక వెంటనే ఇండియాకు స్వాతంత్ర్యము లభించవలెను. ఇండియాలో బ్రిటిషువారి అధికారము పూర్తిగా తొలగిపోవలెను. యుద్ధము ముగిసిన తరువాత ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్య మియ్యబడునని యిప్పుడు మిత్రమండలివారు వాగ్దానములను చేసినా, గారంటీలనిచ్చినా కూడా ప్రస్తుతము ఏర్పడిన యుద్ధసంబంధమైన ఉపద్రవము తొలగదు. ఇండియాలో కోట్లకొలది ప్రజలందరు మనఃపూర్వకముగా యుద్ధములో పాల్గొనుటకు తగినంత అధికమైన ఉత్సాహము వారి మనస్సులలో కలుగదు స్వాతంత్ర్యముయొక్క తేజస్సువల్లనే ప్రజలందరిలోను అత్యధికమైన శక్తిని ఉత్సాహమున్నకూడా కలుగుతాయి. అందువల్ల యుద్ధలక్షణము వెంటనే పూర్తిగా మారిపోతుంది.

తాత్కాలిక ప్రభుత్వము

గనక ఇండియాలో వెంటనే బ్రిటిషువారి పరిపాలనము తొలగవలెనని యీ సంఘమువారు మిక్కిలి గట్టిగా నొక్కి చెబుతున్నారు. ఈరీతిగా బ్రిటను దొరతనమువారొక ప్రకటనను చేసినవెంటనే ఇండియాలో తాత్కాలికముగా వక ప్రభుత్వ సంఘమేర్పడుతుంది. భారత జాతీయప్రభుత్వమువారు మనఃపూర్వకముగా మిత్రమండలితో చేరుతారు. యుద్ధమువల్లకలిగే కష్టనష్టములన్నిటిని వారితో సమంగా పంచుకొంటారు. ఇండియాలోవున్న అన్ని ప్రధాన పక్షముల వారున్నూ, వర్గములవారున్ను మనఃపూర్వకముగా సహకారము చేస్తేనే గాని తాత్కాలిక ప్రభుత్వ సంఘము యేర్పడజాలదు. దీనిలో అన్ని పక్షాల ప్రతినిధులు కూడా వుంటారు. ఈ ప్రభుత్వసంఘమునకు దేశరక్షణమె ప్రధమ కర్తవ్యము. ఇందునిమిత్తము వీరు తమ అధీనములోవున్న సాయుధ సైనికదళములను, నిరాయుధ అహింసాదళములను కూడా వుపయోగిస్తారు. మిత్రమండలి దేశాల సేనలతో కలసి భారత సేనలుకూడా శత్రువులతో పోరాడుతాయి. ఇండియాలో ఫ్యాక్టరీలు పొలములు మొదలైన వాటిలో పనిచేస్తున్న కార్మికుల ఆర్థికస్థితిని వృద్ధికొంకించుటకు వీరు అధికమైన పట్టుదలతో పనిచేస్తారు. ఇండియా దేశమును పరిపాలించేఅధికారము ముఖ్యముగా ఇండియాలోని కోట్లకొలది సామాన్యప్రజలదే.

ఫెడరలు గవర్నమెంటు

తాత్కాలిక ప్రభుత్వమువారు యిండియాకు తగిన రాజ్యాంగవిధానమును సిద్ధపరచుటకు ఒక ప్రజాప్రతినిధి సంఘమును యేర్పరుస్తారు. ఇండియాలో అన్ని పక్షములవారున్ను ఆమోదించుటకు వీలైన రాజ్యాంగవిధానమును యీ ప్రజాప్రతినిధి సంఘమువారు సిద్ధపరుస్తారు. ఇండియాలో ఫెడరలు గవర్నమెంటు యేర్పడవలెను. దీనిలో చేరే రాష్ట్రాలకన్నిటికి మిక్కిలి అధికమైన స్వాతంత్ర్యమున్నూ అవశిష్టాధికారములున్నూ (రెసిడ్యు అరిపర్సు) కూడా వుండవలెను. ప్రపంచములో స్వాతంత్ర్యము గల అన్ని దేశాల ప్రతినిధులున్ను కలసి ఆలోచించి ఇండియాకున్ను, మిత్రమండలి దేశాలకున్ను యిటుపైని వుండవలసిన సంబంధమును నిర్ణయించవలెను.

అన్నిదేశాలకు స్వాతంత్ర్యము

ప్రపంచములో అన్ని దేశాలవారికికూడా యిందువల్ల చాలా లాభము కలుగవలెను. సమయము వస్తే అన్ని దేశాలవారున్ను కలసి శత్రువులతో పోరాడవలెను. ఇటువంటి యేర్పాటు జరిగినయెడల వక ప్రపంచ ఫెడరేషనుకూడా యేర్పడుతుంది. దీనిలో చేరిన దేశాలవారికి యేకాభిప్రాయము కలుగుతుంది. అందువల్ల యీ ఫెడరేషనుకు బలము చాలా అధికమవుతుంది.

ఆసియాఖండములో వున్న ఇండియా, బర్మా, మలయా, ఇండోచీనా, డచ్‌యిండీసు, ఇరాను, ఇరాకు మొదలైన అన్ని దేశాలనుకూడా స్వాతంత్ర్యము లభించవలెను. ఇప్పుడు జపానువారి అధీనములోనున్న ప్రదేశాలలో యుద్ధములో తమకు జయము కలిగిన తరువాత మిత్రమండలికి చేరిన దేశాలవారు తమ పరిపాలనను సేర్పరచుకొనుదురు మొట్టమొదట ఇండియాకు స్వాతంత్ర్యము లభించవలెను.

ప్రపంచ ఫెడరేషను

ఈ సంఘమువారి కిప్పుడు భారతదేశ స్వాతంత్ర్యము భారతదేశరక్షణము యిదే ముఖ్యతమములు కాని ప్రపంచములో స్వాతంత్ర్యము గల అన్ని దేశాలవారి తోడనుకూడిన వక అఖిలప్రపంచ ఫెడరేషను కూడా యేర్పడవలెనని యీ సంఘమువారు ముఖ్యముగా కోరుకున్నారు. ఇది యేర్పడితే తప్ప మరేవిధముగాను ప్రపంచములో కలిగే కొత్తసమస్యలను అనుకూలముగా పరిష్కరించుట సాధ్యముకాదు. ఈ ఫెడరేషనులో చేరిన అన్ని దేశాల స్వాతంత్ర్యమును యీ ఫెడరేషనువారు కాపాడుతూ వుండవలెను. దీనిలో చేరిన దేశాలవారిలో వక దేశంవారు మరివక దేశమువారి స్వాతంత్ర్యమును కున్నూ యితర లాభములకున్నూ యేవిధముగాను భంగమును కలిగించకుండా వుండుటకు యీ ఫెడరేషనువారు తగిన యేర్పాటులను చేయవలెను. అల్పసంఖ్యాకులైన ప్రజలుగల దేశాలకు అధికసంఖ్యాకులైన ప్రజలుగల దేశాలవల్ల అన్యాయము జరుగకూడదు వెనుకబడివున్న దేశాలకున్ను, ప్రజలకున్ను ఫెడరేషను వారత్యధికముగా తోడ్పడవలెను. ప్రపంచములోని సహజవస్తు సంపదలన్ని దేశములకున్ను ఆ దేశములలోని ప్రజలందరికి సరిపడేలాగు లభిస్తూ వుండవలెను. ఇటువంటి ఫెడరేషను యేర్పడిన తరువాత ప్రపంచములో యే దేశములోను కూడా సైనికదళములు నౌకాదళములు విమానదళములు మొదలైనవేవికూడా వుండనక్కరలేదు. ప్రపంచ ఫెడరలు గవర్నమెంటువారి స్వాధీనములో మాత్రము వక ఫెడరలు సైన్యము ముఖ్యముగా వుండవలెను. ఈ దళమువారే ప్రపంచములో అన్ని దేశాలలోను శాంతిని కాపాడుతూ వుండవలెను. ఇండియాకు స్వాతంత్ర్యము లభిస్తే భారతజాతీయ ప్రభుత్వమువారు సంతోషపూర్వకంగా ప్రపంచ ఫెడరేషనులో చేరుతారు. దీనిలో చేరే దేశాలన్నిటికి సమాన హక్కులు, సమాన గౌరవముకూడా వుండవలెను. ఈ ఫెడరేషను యొక్క ప్రధానసిద్ధాంతములు నామోదించి ప్రతిదేశమువారున్ను దీనిలో చేరవచ్చును. ప్రస్తుతము మిత్రమండలిదేశాలకు మాత్రమే యీలాటి ఫెడరేషనుగా యేర్పడవలెను వీరు వెంటనే ఈరీతిగా ఫెడరేషనును యేర్పరిస్తే యుద్ధము, శాంతి, మొదలగు విషయములలో మిక్కిలి గొప్ప ఫలితము కలుగుతుంది. శత్రుదేశాల ప్రజలలో కూడా గొప్ప మార్పు కలుగుతుంది.

ఈ యుద్ధమువల్ల ప్రపంచములో అన్ని దేశాలకున్ను అతిదారుణమైన నష్టము కలుగుతూవున్నప్పటికి ఇటువంటి ఫెడరేషను యేర్పరుచుటకు మిత్రమండలి దేశాల ప్రభుత్వాలవారిప్పుడు కూడా అంగీకరించుటలేదు. భారతదేశమును రక్షించుటకున్ను భారతీయులు రష్యా చీనాదేశములకు అధికమైన సహాయము చేయగలుగుటకున్ను మాత్రమె ఇండియాకు వెంటనే స్వాతంత్ర్యము లభించవలెనని కాంగ్రెసువారు స్పష్టముగ చెబుతూవున్నారు బ్రిటిషు మిత్రమండలి దేశాలవారు దీనికి కూడా అంగీకరించడములేదు. బ్రిటను దొరతనమువారు దీనికి కేవలము ప్రతికూలముగానే ప్రచారము చేస్తున్నారు. అమెరికామొదలైన దేశాల పత్రికలవారు కూడా బ్రిటిషువారికి అనుసరిస్తున్నారు. రష్యా చీనా దేశాలస్వాతంత్ర్యమున కెంత మాత్రము భంగము కలుగగూడదు. మిత్రమండలివారు భారతదేశ రక్షణము నిమిత్తము చేస్తూవున్న యేర్పాటులకు కూడా నిరోధము కలుగకూడదు. ఇపుడు ఇండియా చీనా రష్యా దేశములకు శత్రుదేశాలవల్ల ప్రమాదము చాలా అధికమవుతున్న దేగాని తగ్గడము లేదు ఇటువంటి సమయములో భారతీయులు విదేశీయుల పరిపాలనకు లొంగివుండడము వల్లను కేవలము ఉదాసీనులుగా వుండడము వల్లను భారతదేశమునకు అగౌరవము చాలా అధికమవుతున్నది. ప్రజలకు దేశరక్షణ శక్తిచాలా తగ్గిపోతున్నది. భారతీయులందరు వెంటనే శత్రువులతో పోరాడవలెను. మిత్రమండలికి సహాయముచేయవలెను. ఇందునిమిత్తము ఇండియాకు వెంటనే స్వాతంత్ర్యము లభించవలెను.

ఈవిషయములో భారత కాంగ్రెసు కార్యసంఘమువారు బ్రిటిషువారికన్నీ మిత్రమండలి దేశాలవారికిన్నీ యిదివరకే మనఃపూర్వకముగా ఒక విజ్ఞప్తిని చేశారు. దానిని విదేశీయులు చాలామంది నిరసించారు. ఇండియా దేశమునకున్నూ యితర దేశములకున్ను కలిగిన ఆవశ్యకతను వీరెవరున్ను గుర్తించివుండలేదు. వీరిలో కొందరు భారతస్వాతంత్ర్యమునుగురించి ప్రతికూలాభిప్రాయములను కూడా వెల్లడించారు. భారతజాతికంటే తమ జాతి గొప్పదన్న దురభిమానము వీరికి మిక్కిలి హెచ్చుగా వున్నది. ఇతరదేశములను తమ ఆధీనములో వుంచుకోవలెనన్న గాఢకాంక్ష వీరికిప్పుడుకూడా చాలా హెచ్చుగానే వున్నది.

అయినప్పటికి ఈసంఘమువారు కడపటిసారి ప్రపంచముయొక్క మేలు కోరి బ్రిటను మిత్రమండలి దేశాలవారికి యీరీతిగా విజ్ఞప్తిని చేస్తున్నారు. సామ్రాజ్యకాంక్షను నిరంకుశాధికారమును వదలుటకు యిప్పుడుకూడా బ్రిటను దొరతనమువారు రంగీకరించుటలేదు వీరు ఇండియాలో నిరంకుశ పరిపాలనమును కొండే ముఖ్యతమములు కాని ప్రపంచములో స్వాతంత్ర్యము గల అన్ని దేశాలవారి తోడనుకూడిన వక అఖిలప్రపంచ ఫెడరేషను కూడా యేర్పడవలెనని యీ సంఘమువారు ముఖ్యముగా కోరుకున్నారు. ఇది యేర్పడితే తప్ప మరేవిధముగాను ప్రపంచములో కలిగే కొత్తసమస్యలను అనుకూలముగా పరిష్కరించుట సాధ్యముకాదు. ఈ ఫెడరేషనులో చేరిన అన్ని దేశాల స్వాతంత్ర్యమును యీ ఫెడరేషనువారు కాపాడుతూ వుండవలెను. దీనిలో చేరిన దేశాలవారిలో వక దేశంవారు మరివక దేశమువారి స్వాతంత్ర్యమునకున్నూ యితర లాభములకున్నూ యేవిధముగాను భంగమును కలిగించకుండా వుండుటకు యీ ఫెడరేషనువారు తగిన యేర్పాటులను చేయవలెను. అల్పసంఖ్యాకులైన ప్రజలుగల దేశాలకు అధికసంఖ్యాకులైన ప్రజలుగల దేశాలవల్ల అన్యాయము జరుగగూడదు వెనుకబడివున్న దేశాలకున్ను, ప్రజలకున్ను ఫెడరేషను వారత్యధికముగా తోడ్పడవలెను. ప్రపంచములోని సహజవస్తు సంపదలన్ని దేశములకున్ను ఆ దేశములలోని ప్రజలందరికి సరిపడేలాగు లభిస్తూ వుండవలెను. ఇటువంటి ఫెడరేషను యేర్పడిన తరువాత ప్రపంచములో యే దేశములోను కూడా సైనికదళములు నౌకాదళములు విమానదళములు మొదలైనవేవికూడా వుండనక్కరలేదు. ప్రపంచ ఫెడరలు గవర్నమెంటువారి స్వాధీనములో మాత్రము వక ఫెడరలు సైన్యము ముఖ్యముగా వుండవలెను. ఈ దళమువారే ప్రపంచములో అన్ని దేశాలలోను శాంతిని కాపాడుతూ వుండవలెను. ఇండియాకు స్వాతంత్ర్యము లభిస్తే భారతజాతీయ ప్రభుత్వమువారు సంతోషపూర్వకంగా ప్రపంచ ఫెడరేషనులో చేరుతారు. దీనిలో చేరే దేశాలన్నిటికి సమాన హక్కులు, సమాన గౌరవముకూడా వుండవలెను. ఈ ఫెడరేషను యొక్క ప్రధానసిద్ధాంతములు నామోదించి ప్రతిదేశమువారున్ను దీనిలో చేరవచ్చును. ప్రస్తుతము మిత్రమండలిదేశాలకు మాత్రమే యీలాటి ఫెడరేషనుగా యేర్పడవలెను వీరు వెంటనే ఈరీతిగా ఫెడరేషనును యేర్పరిస్తే యుద్ధము, శాంతి, మొదలగు విషయములలో మిక్కిలి గొప్ప ఫలితము కలుగుతుంది. శత్రుదేశాల ప్రజలలో కూడా గొప్ప మార్పు కలుగుతుంది.

ఈ యుద్ధమువల్ల ప్రపంచములో అన్ని దేశాలకున్ను అతిదారుణమైన నష్టము కలుగుతూవున్నప్పటికి ఇటువంటి ఫెడరేషను యేర్పరుచుటకు మిత్రమండలి దేశాల ప్రభుత్వాలవారిప్పుడు కూడా అంగీకరించుటలేదు. భారతదేశమును రక్షించుటకున్ను భారతీయులు రష్యా చీనాదేశములకు అధికమైన సహాయము చేయగలుగుటకున్ను మాత్రమె ఇండియాకు వెంటనే స్వాతంత్ర్యము లభించవలెనని కాంగ్రెసువారు స్పష్టముగ చెబుతూవున్నారు బ్రిటిషు మిత్రమండలి దేశాలవారు దీనికి కూడా అంగీకరించడములేదు. బ్రిటను దొరతనమువారు దీనికి కేవలము ప్రతికూలముగానే ప్రచారము చేస్తున్నారు. అమెరికామొదలైన దేశాల పత్రికలవారు కూడా బ్రిటిషువారికి అనుసరిస్తున్నారు. రష్యా చీనా దేశాలస్వాతంత్ర్యమున కెంత మాత్రము భంగము కలుగగూడదు. మిత్రమండలివారు భారతదేశ రక్షణము నిమిత్తము చేస్తూవున్న యేర్పాటులకు కూడా నిరోధము కలుగకూడదు. ఇపుడు ఇండియా చీనా రష్యా దేశములకు శత్రుదేశాలవల్ల ప్రమాదము చాలా అధికమవుతున్న దేగాని తగ్గడము లేదు ఇటువంటి సమయములో భారతీయులు విదేశీయుల పరిపాలనకు లొంగివుండడము వల్లను కేవలము ఉదాసీనులుగా వుండడము వల్లను భారతదేశమునకు అగౌరవము చాలా అధికమవుతున్నది. ప్రజలకు దేశరక్షణ శక్తిచాలా తగ్గిపోతున్నది. భారతీయులందరు వెంటనే శత్రువులతో పోరాడవలెను. మిత్రమండలికి సహాయముచేయవలెను. ఇందునిమిత్తము ఇండియాకు వెంటనే స్వాతంత్ర్యము లభించవలెను.

ఈవిషయములో భారత కాంగ్రెసు కార్యసంఘమువారు బ్రిటిషువారికన్నీ మిత్రమండలి దేశాలవారికిన్నీ యిదివరకే మనఃపూర్వకముగా ఒక విజ్ఞప్తిని చేశారు. దానిని విదేశీయులు చాలామంది నిరసించారు. ఇండియా దేశమునకున్నూ యితర దేశములకున్ను కలిగిన ఆవశ్యకతను వీరెవరున్ను గుర్తించివుండలేదు. వీరిలో కొందరు భారతస్వాతంత్ర్యమునుగురించి ప్రతికూలాభిప్రాయములను కూడా వెల్లడించారు. భారతజాతికంటే తమ జాతి గొప్పదన్న దురభిమానము వీరికి మిక్కిలి హెచ్చుగా వున్నది. ఇతరదేశములను తమ ఆధీనములో వుంచుకోవలెనన్న గాఢకాంక్ష వీరికిప్పుడుకూడా చాలా హెచ్చుగానే వున్నది.

అయినప్పటికి ఈసంఘమువారు కడపటిసారి ప్రపంచముయొక్క మేలు కోరి బ్రిటను మిత్రమండలి దేశాలవారికి యీరీతిగా విజ్ఞప్తిని చేస్తున్నారు. సామ్రాజ్యకాంక్షను నిరంకుశాధికారమును వదలుటకు యిప్పుడుకూడా బ్రిటను దొరతనమువారు రంగీకరించుటలేదు వీరు ఇండియాలో నిరంకుశ పరిపాలనమును నడిపి ఇండియా ప్రజలకు అధికారకాంక్ష లేశమైనా లేదు

ఇండియాకు స్వాతంత్ర్యము లభించిన పిమ్మట తామే ప్రభుత్వాధికారములను వహించవలెనన్న అధికారకాంక్ష కాంగ్రెసువారికి లేశమైనా లేదని మేము స్పష్టముగా తెలియజేస్తున్నాము. ప్రభుత్వాధికారము ప్రజలకందరికీ కూడా లభించగలదు మేము స్వార్థపరత్వముతో సత్యాగ్రహమును ప్రారంభిస్తున్నామని యెవరున్ను ఆపోహపడగూడదు.

నెహ్రూ ప్రసంగము

(1 వ పేజి తరువాయి)

నదేమియు చేయరా పని కాంగ్రెసు తలచుచుండెను. ఐనను, భారతదేశ క్షేమము విచారించినను, ప్రజాప్రతినిధిరాజ్యము లన్నిటి క్షేమము విచారించినను, భారతదేశము అస్వతంత్రముగా నుండుట పనికి రాదు. ఇట్టి అస్వతంత్రస్థితిని నే నెన్నటికిని సహింపను. వార్ధాతీర్మానమునకు నేను గూడ కారకుడ నైనందుకు చాలమంది ఆశ్చర్యము వెలిబుచ్చిరి. ఆశ్చర్యపడవలసిన విషయ మిందులో నేమియులేదు. బుద్ధిపూర్వకముగా, హృదయపూర్వకముగా నేను ఆ నిర్ణయము నంగీకరించితిని. కాంగ్రెసుయిప్పుడు ఆలోచనా పూర్వకముగానే గొప్ప ఉద్యమమును ప్రారంభింపనున్నది. బ్రిటిషు ప్రభుత్వమువారు చేయగల దానికి కాంగ్రెసు అణుమాత్రమైను భయపడదు.

సామ్రాజ్యతత్త్వము విడనాడు నుద్దేశ్యము బ్రిటెనుకులేదు

ప్రజాప్రతినిధి రాజ్యముల మీదనున్న అధికారమును చేజేసి కాంగ్రెసువారు పరస్పరాధీన క్రిప్సుగారికి దురూహ్యములై అనేక విషయములు చెప్పియుండిరి. జపాను ఇండియా సరిహద్దులకు వచ్చియున్నది. ఫ్రాంసు పడిపోయెను. ప్రజాప్రతినిధి రాజ్యములు. యుద్ధమును సరిగా కొనసాగించుట లేదు. ప్రతి అడుగున బ్రిటిషు ప్రభుత్వము పప్పులో కాలువేయుచుండెను. ఉపద్రవము మాపుమీరలో నుండెను. ఈ కారణములవలన సాధారణపరిస్థితులలో చేయుట కెన్నడు నంగీకరింపని పనులు చేయుటకు మన మంగీకరించితిమి. సామ్రాజ్యతత్త్వమును విడనాడు నుద్దేశ్యము బ్రిటెనుకెంత మాత్రములేదని నేను గ్రహించుట వల్ల నాయభారములు విఫలమైన నాటినుండియు నా ప్రాణమునకు చాలా హాయి చిక్కినది. సామ్రాజ్యతత్త్వమును విడనాడెద మని బ్రిటిషు పజలు హృదయపూర్వకముగా చెప్పియుండినచో స్థితిగతులు మరొకవిధముగా నుండెడివి. పరిమితమగు ఒకవలయములో పనిచేయుటకు కాంగ్రెసువారు సిద్ధముగా లేరు. దేశపరిపాలన మిప్పటి విధముగానే యుండుచో భారతదేశమునకును, ప్రపంచమునకును మహానర్థము కలుగును. సివిలు పరిపాలనము కొనసాగించుటలో అధికారులు ఆసమర్థత చూపుచున్నారు. సర్వీసు వుద్యోగులు అసమర్థత జూపుచున్నారు. మలయా, బర్మాలో జరిగిన విషయములు యిందుకు నిదర్శనములుగా నున్నవి.

బ్రిటిష్ సామ్రాజ్యము బొమ్మరిల్లు

బ్రిటిష్ సామ్రాజ్యము బొమ్మరిల్లు వలె నున్నది. బ్రిటిష్ సామ్రాజ్యము చాల బలిష్ఠమైనది. చాలా విస్తీర్ణము కలది. ఐనను, బహుస్వల్పకాలములో చాల గొప్ప నష్టములు సామ్రాజ్యమునకు తటస్థించెను. ఇంత స్వల్పకాలములో యింత గొప్ప నష్టములు యే సామ్రాజ్యమునకు కలిగియుండలేదు. మూడుసంవత్సరములు ఘోరముగా చెలరేగుచుండిన యుద్ధములో యింత గొప్ప నష్టములు కలిగెనను బ్రిటిష్ ప్రభుత్వమువారు నీతి తప్పుకొనలేదు.

చీనాకు సహాయము

చీనాకు నష్టము కలిగించుపనులుచేయుట నాకెంతమాత్రము యిష్టము లేదు. చీనా స్వాతంత్ర్యమునకై నా ప్రాణమునర్పించుటకు గూడ నేను సిద్ధముగానున్నాను. కాని నేనేమి చేయగలను? మన ప్రస్తుతస్థితిలో చీనాకు మనమేమైన సహాయముచేయగలమని మీయుద్దేశమా? ఇంపీరియలిస్టు దేశములగు జపాను, బ్రిటెనులచే తన్నులుతినుటగూడ వారకు యిష్టములేదు. ప్రపంచమంతయు స్వతంత్రముగా నుండుటకుగాను ఈ సామ్రాజ్యతత్త్వమును ప్రతిఘటించిపోరుటే నాపరమోద్దేశమై యుండెను. ఏ విధముగనైనను సరే స్వాతంత్ర్యమును సాధించి, దీనిని రక్షించుకొనవలెనను ఉద్దేశ్యము నాకులేదు. ప్రపంచశాంతికిని, భద్రతకును భారతదేశము యొక్కవగా తోడ్పడగలందులకై నేను మన దేశమునకు స్వాతంత్ర్యము కావలెనని కోరుచున్నాను. ఊరకుండుటకంటె ధైర్యంతో పోరాడి పరాజితులమైననేమే యను ఉద్దేశ్యముతో మన మిప్పుడీ నిర్ణయము గావించియున్నాము. ఈ నిర్ణయము సరియైనదే.

వెంటనే స్వాతంత్ర్యము కలుగవలెను

భారతదేశమునకు వెంటనే స్వతంత్రదేశము కావలెను. మన కష్టములు కన్నిటికిని యిదొక్కటే ప్రతిక్రియ. దేశముపైకి యెవ్వరు వచ్చినను సరే, వారిని ప్రతిఘటించుటకు స్వాతంత్ర్య మవసరము. చాల సంవత్సరములు నుండియు మనము స్వాతంత్ర్యమునకై పోరాడుచున్నాము. ఇది కేవలము మన స్వాతంత్ర్యమునకు సంబంధించిన సమస్యయైనచో యింకా కొన్ని నెలలు, కొన్ని సంవత్సరములపాటు గూడ నేను వేచియుండెడివాడనే కాని ప్రపంచ స్వాతంత్ర్యమునకై పోరాడవలసినదని మనలను కోరుచున్నారు. మనకు లేని స్వాతంత్ర్యమునకై మనము పోరాడజాలము. తనకు తెలియని ఒకానొక వస్తువుకై పోరాడవలసినదని ప్రజలను కోరుచో ప్రజ లట్టి దానికి ఉత్సాహముతో పోరాడజాలరు. ఇప్పుడు జరుగనున్న పోరాటము ఒక్క స్వరాజ్యమునకు మాత్రమే కాదు. ఒక గొప్ప ఉపద్రవము నెదుర్కొని, బయటబడుటకు మనము పోరాడుదుము. ఇప్పుడు మన మూరకుండుచో ప్రభుత్వమువారి అసమర్థత మనలను రొంపెలో దింపి, చీనా, రష్యాలకు మహానర్థము కలుగజేయును.

బ్రిటిషువారు ఇండియా వదలిపోవుట

బ్రిటిష్‌వారు భారతదేశమునుండి వెళ్లిపోవలెను ఉద్యమమునకు నేను ప్రతికూలుడనుగాను. పూర్తిగా అనుకూలుడనే. బ్రిటిష్‌వారు దేశము వదలి వెళ్లవలెనని నేను చాల కాలమునుండి కోరుచుండెదను. నేనలు వెళ్లిపోవుచో జపాను దేశములోనికి ప్రవేశించునను భావమునాకు ఆనందం కలిగించుచుండెను. కాని మహాత్ముడిప్పుడు చెప్పినదానివల్ల నా భయము తీరినది.

మహాత్మునికి తోడ్పడుడు

క్రొత్త ఉద్యమములో ప్రజలు మహాత్ముకి సంపూర్ణముగా తోడ్పడవలెను. జపానువారు దేశమంతటిని జయించుటగాని, దేశమునందలి పరిపాలనా విధానమునకు బరులు తమ పరిపాలనా విధానము నేర్పరుచుటగాని, దేశమంతట నేనల నుంచుటగాని సాధ్యముకాదు.

నిజమయిన స్వదేశీ

ఈ మీ దేశములో సుమారు పదిలక్షల ఎకరములలో పెరిగినది; మీ దేశీయులు దాదాపు పదిలక్షలమంది కాయకష్టముతో పండించి తయారుచేసినది! టీ నిజముగా స్వదేశీ వస్తువు. ఇప్పుడు టీ ఈ విశాల దేశములో నివసించు అనేక కోట్లమందికి - యువకులకు వృద్ధులకు, శ్రీమంతులకు, పేదలకు, అందరికిని-సర్వసామాన్యమయిన పానీయమయినది. మీ జాతీయ పానీయమును విడువక త్రాగుచుండుడు.

శుద్ధమయిన వేడినీరు. కొంచెము వేడిచేసిన శుద్ధమయిన పాత్ర. ఒక స్పూన్ టీ యొక్కక్కరికిన్ని మొత్తముగా నొక స్పూన్ అధికముగాను పాత్రలో వేసి కాగుచున్న నీటిని వేయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్పవలెను.

ఇండియన్ టీ

సర్వసామాన్య పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK144 V

హాయ్-హాయ్

"సంజీవి మాల్ టెడ్ ఫుడ్"

సంజీవి డిపో
కొత్తపల్లి - (తూ. గో. జిల్లా)

ఒక్కగ్లాసు "సంజీవి మాల్ టెడ్ ఫుడ్"
కలిపినపాలు, సామ్మశిల్లిన
మీ ప్రాణమునకు హాయిని;
బలహీనమైన మీ దేహమునకు
పుష్టినీ; సమకూర్చును.
ఇది జీవనీయ పదార్థముల
(విటమిను)
మిళితమైన అమూల్య
దేశీయ ఆహార పానీయము.

ఆంధ్ర, నైజాం, దత్తమండలాలకు
సోల్ ఏజంట్లు:—తటవర్తి నారాయణమూర్తి అండ్ సన్సు,
భీమవరం. (ప. గో. జిల్లా.)

ఆకసము
ఆక్రమించి
గెల్పొందుడు!

గవర్నరు
యుద్ధనిధికి
చందా నొసంగి
విమానములను
అధికముగా
చేర్పించుడు!

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది

LIPTON'S

ఉత్తేజకరమైనది
నేదదీర్చును

LIPTONS WHITE LABEL TEA

జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్

LTK 328

మదరాసు రేడియో

శుక్రవారం, ఆగస్టు 7

(211; 41.27; 60.98 మీటర్లు)

వార్తలు:—తెలుగులో వార్తలు, ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం; సాయం. 6-25 గం. రాత్రి 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు, ఉద. 8-0 గం. మధ్యా. 1-30 గం. సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. బడులుదాడి. సాయం. 6-10 గం. వాణిజ్యవార్తలు, సాయం. 6-15 గం. స్థానిక వార్తలు ప్రకటనలు. రాత్రి 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం రాత్రి 9-30 గం. నుండి 10-0 గం.

ప్రసంగాలు:—స్త్రీలకై ప్రసారం. తెలుగు) మధ్యా. 1-0 గం. పైకూర్మ్యలకై ప్రసారం. మధ్యా. 2-10 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) సాయం 4-0 గం. ప్రపంచ సమీక్ష (తెలుగు) రాత్రి 7-15 గం ప్రపంచ విషయాలు బి. బి. సి. ప్రసారం. రాత్రి 8-30 గం. గ్రామీణులకై ప్రసారం (తెలుగు) సాయం. 6-35 గం.

సంగీతం:—ఉ. యస్. బి జయరాఘ (గాత్రం) ఉద. 8-10 గం. మధ్యా. 1-35 గం. ఇ. శంకరశాస్త్రి (వీణ) సాయం. 5-0 గం. రాత్రి 8-0 గం. యస్. శంకరన్ (గాత్రం) సాయం. 6-45 గం. జంత్రవాద్యగానం. రాత్రి 7-30 గం. కే. సుబ్బరాయుడు రాత్రి 7-45 గం. 9-0 గం; 9-30 గం. పి. తెల్యగం (పిలిశోవాటరం) రాత్రి 8-45 గం.

కిరాణాలు:—ఉద 7-0 గం; 7-50 గం. 8-40 గం; మధ్యా 2-30 గం. సాయం 4-30 గం; 5-45 గం; 6-20 గం.

ఉత్తర కాకసస్సులో వెట్రోలుగనుల వంకకు జర్మను పురోగమనము

రషియనులు వెనుకకు తగ్గుచుండుట

ముఖ్యస్థలములను పట్టుకొనినట్లు జర్మను ప్రకటన

జర్మనులదృష్టిని మళ్లించుటకు మాస్కోవద్ద రషియను విజృంభణము

లండను, ఆగస్టు 5:—

కాకసస్సు ఉత్తరభాగములో ముఖ్యముగా మెయికోపులోనున్న వెట్రోలు గనుల వంకకు జర్మనులు తరుముకొనివచ్చుచున్నారు. శత్రుబలము హెచ్చుగా నుండుటవల్ల రషియనులు వెనుకకు పోవుట తప్పటలేదు.

బియలయాగ్లినా సిమిలియాన్స్కాయా ప్రదేశములలో రషియనులు తిరోగమనము సాగించిరి.

కాకసస్సుకుండి జర్మనులదృష్టి మళ్లించుటకై రషియనులు మాస్కోకు పడమర 30 వేలమైళ్లదూర ఘోరమగు సంగ్రామము ప్రారంభించినట్లు స్వీడిష్ వార్త తెలుపుచున్నది.

అర్ధవలయాకృతిగా జర్మనుల పురోగమనము

లండను, ఆగస్టు 5:—

వాన్ బాక్ గారి జర్మను టాంకుదళములును కాల్వలదళములును పడమటి అజోవ్ సముద్రతీరమునుండి తూర్పున రాస్టావు బాకూ రైలుమార్గమునున్న ఆర్మవీర్ వంకకు అర్ధవలయాకారముగా అమరి, కాకసుఉత్తర భాగములోని పెట్రోలుగనులను సమీపించుటకు యత్నించుచున్నవి. తూర్పున ఆర్మవీరుకు 13 మైళ్లదూరమువరకు తమ సేనలు వచ్చియున్నట్లు జర్మనులు నేడు ప్రకటన గావించిరి. పడమట క్రాస్నడారును చేరుకొని పెట్రోలు నష్టచేయు యంత్రాగారములను వశపరచుకొనుటకు యోచించుచున్నవి. జర్మను సైనిక వలయార్ధములో తూర్పుభాగము ఆర్మవీరు సమీపమునకు వచ్చినదిగాని పడమటిభాగము క్రాస్నడారు వంకకు అంత శీఘ్రగమనము సాగింపగలుగుట లేదు. కారణము, ఇచ్చట రషియనుకాకసస్ సేనల ప్రతిఘటనము చాలా ఎక్కువగా నుండుటయే. జర్మను సైనిక వలయార్ధము యొక్క తూర్పు పడమటి భాగములు రెండును పురోగమనము సాగించి చివరకు మెయికోపులోని పెట్రోలు గనులను చుట్టుముట్టుటకు సంకల్పించినవి.

మెయికోపుకు 30 మైళ్లలోగా జర్మను సేన?

జర్మను ప్రకటనలో ఈ క్రింది విశేషములు కలవు:—

"క్రాస్నడారుకు 85 మైళ్లఈశాన్యమున, మెయికోపుకు 30 మైళ్ల దూరములోనున్న క్రోపాట్కిను అను రైల్వే జంక్షనును పట్టుకొంటిమి.

ఆర్మవీరున కుత్తరమున క్యూబాన్ నది పడమటి ఒడ్డున చాలాచోట్ల జర్మను సేనలు స్థిరపడియున్నవి. ఇచ్చట క్యూబాన్ నది పడమటి ఒడ్డున చాలాచోట్ల జర్మను సేనలు స్థిరపడియున్నవి. ఇచ్చట క్యూబాన్ నది ఒడ్డును 60 మైళ్ల పొడుగున ఆక్రమించితిమి."

కుబ్బేవస్కాయా దగ్గర చాలా మార్గ జర్మను సేనలను మరలించినట్లు రషియను ప్రకటనలో కలదు.

సాల్స్కనుండి దక్షిణముగా శత్రు పురోగమనము

మాస్కో, ఆగస్టు 5:—

పైన తెలిపిన అర్ధవలయాకృతి యగు పురోగమనము కాక, మరొకవైపునుండి గూడ శత్రు పురోగమనము సాగుచున్నది. సాల్స్కకు 50 మైళ్ల వైరుతిగా నున్న బియలయాగ్లినా ప్రదేశము యుద్ధరంగముగా మారినదని రాయిటరు బిలేఖరి వ్రాయుచున్నాడు. బియలయాగ్లినా, టిఖారెట్స్కకు 50 మైళ్ల దూరము. టిఖారెట్స్కనుండి అజోవ్ సముద్రమునకును నల్లసముద్ర రేవు పట్టణములకును రైలుమార్గములు పోవుచున్నవి. కనుక టిఖారెట్స్కపైకన్నుంచియే జర్మనులు బియలయాగ్లినావద్ద పోరుచున్నారని ఊహించవచ్చును. టిఖారెట్స్కకు ఉత్తరమున రషియనులు ఎంతటి తాకిడి నైనను ఓర్చి నిశ్చలముగా యుద్ధము సాగించుచున్నారు. రషియను గుర్రపుదళములు సుమారు 10 వేల మంది జర్మను సైనికులను చంపివేసిరి.

బియలయాగ్లినావద్ద రషియను తిరోగమనము

బియలయాగ్లినా వద్ద జరిగిన ఘోరమగు యుద్ధములో ప్రతిదారు లక్షమంది బెబ్బతిన్నారనియు జర్మనులు పంపగలిరి. జర్మనులు ఎంత శీఘ్రముగా యుద్ధము జరిపినా రషియను లంతశీఘ్రముగా ప్రతిఘటించి కాని చివరకు రషియనులు తిరోగమనము సాగించవలసి వచ్చెను.

సముద్ర తీరమున దిగుటకు జర్మను ప్రయత్నము

అజోవ్ సముద్ర తీరమున జర్మనులు దిగుటకు ప్రయత్నము గావించుచున్నారు.

రెండవ రంగం

ప్రారంభమగు దినము సమీపించుచున్నది

రషియను రేడియో ప్రసంగం

స్టాలినుకు రూజ్వెల్టు సందేశము

లండను, ఆగస్టు 6:—

రషియను రేడియో ద్వారా ఒక సుప్రసిద్ధ వ్యాఖ్యాత ఇట్లు చెప్పెను:— "ఒడంబడిక ప్రకారము బ్రిటను జర్మనీకి రెండవరంగము ప్రారంభించు దినము సమీపించుచున్నది. కనుక జర్మనీకి కలవరము హెచ్చి ఈలోగా కాకసస్సును కబళించుటకు విశ్వప్రయత్నము చేయుచున్నది."

స్టాలినుకు రూజ్వెల్టు సందేశం

మాస్కో, ఆగస్టు 6:—

అమెరికా సంయుక్త రాష్ట్ర అధ్యక్షులగు రూజ్వెల్టుగారు రష్యానియంతయగు స్టాలిన్ మేజర్ జనరల్ ఫాలెట్ గారి ద్వారా ఒక సందేశము పంపిరి. వారు మాస్కో వచ్చిరి. రషియాకు అమెరికను సహాయము ఎక్కువగు మార్గమును ఆలోచించుట ఫాలెట్ గారి రాకయొక్క ముఖ్యోద్దేశ్యము.

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"బ్రిటను రెండవరంగము ప్రారంభించనిచో జర్మనీతో యుద్ధము ఈ ఏడాదికాకపై ఏడాదికూడా కొనసాగవలసివచ్చును.

అదికాక జర్మనులు ఫ్రాన్సులో ఇప్పుడు చేయుచున్న గొప్ప సన్నాహములు బ్రిటను మీద దండయాత్ర జరుపుటకొరకని ఒక వదంతి బయలుదేరినది. కనుక బ్రిటను రెండవ రంగము మొదలుపెట్టక తామసించుట ఎక్కువ అపాయమును కొని తెచ్చుకొనుటే.

కాకసస్సుతోపాటు ఈశాన్యపు బహుశః పైప్రసు సీరియాలను జయించక ముందు హిట్లరు బ్రిటనుపై దాడికి సంకల్పించి యుండనని ప్రముఖుల అభిప్రాయము."

చైనాయుద్ధం:

హాంకోపై మిత్ర విమానాల దాడి

లక్ష్యాలకు దెబ్బతగులుట

చుంకింగు, ఆగస్టు 5:—

జనరలు స్టిల్వెల్ గారి కార్యాలయమునుండి యీదినం వెలువడిన అమెరికను ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

నిన్న హాంకోలో జపానీయుల స్థావరాలమీద దెబ్బతీయబడెను. ఓడరేవుభవనాలకు దెబ్బతగిలెను.

ఈవారాళ ఉదయమున జపానీయ విమానాలు క్వాలిన్ పట్టణంమీద దాడి జరిపెను. రెండు శత్రు విమానాలను అమెరికను పోరాటవిమానాలు కూల్చెను. మరొక విమానం విమానఘ్నశతఘ్నులచే కూల్చబడెను.

సిన్ నదీ ప్రాంతములపై జపానీయులపై దాడి

చుంకింగు, ఆగస్టు 5:—

ఈవారాళ వెలువడిన చైనీయప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

ముకాన్ ఆగ్నేయముగా సిన్ నది ఉత్తర తీరములో వాన్-చిన్ పూ యాంగ్ వైయ్రా అను పట్టణాలలో జపానీయ స్థావరాలమీద చైనీయ సేనలు దాడి చేస్తున్నవి. ఈ దాడిని ప్రతిఘటించుటకు జపానీయ సేనలు రిజర్వుదళాలను సిన్ నదిలో పడవలద్వారా దెచ్చుకొనిరి. అందు మూడు పడవలు ముంచబడెను. చైనీయులు జపానీయ రవాణా నావలమీద దెబ్బ తీయుచున్నారు.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఆగస్టు 5:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	193-0-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	196-0-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	192-8-0
కాంట్రాక్టు	(జనవరి)	312-8-0
,,	(మార్చి)	305-0-0
,, అత్యధికధర	(జనవరి)	315-8-0
,, అత్యల్పధర	(మార్చి)	311-8-0

చూడిధర నిలుకడతో ప్రారంభమై తరువాత మందగించి వ్యాపారంవల్ల అనంతరం పెరిగెను. ముగింపువేళకు తక్కువగా నుండెను.

టర్కీ తాటస్థ్యము ప్రధాని ప్రకటన

బ్రిటను జర్మనీ దేశాలతో ఒడంబడిక ను విశ్వాసంతో పాటించును

విషీ, ఆగస్టు 5:—

టర్కీ ప్రధాని ఎం. సారజోగ్లూ గారి విశ్వాసపాత్రమెంటులో టర్కీ విధానము గూర్చి మాట్లాడుతూ టర్కీ యుద్ధంలో చేరకుండా తటస్థంగానే ఉండుటకు సర్వయత్నములు గావింపబడునాయం, టర్కీ దేశమునకు గాని, దాని స్వాతంత్ర్యమునకు గాని ఘాతము కలిగేయెడల కడపటి మనుష్యుడు బ్రతికియుండేవరకు టర్కీ పోరాడునని చెప్పిరి. ఇందుకుగానే టర్కీలో సైన్యము సర్వసిద్ధముగా నుంచబడియున్నది. ఇప్పటి వరకు నుండిన రీతిని యిక మీదట కూడా తటస్థముగానే ఉండుటకు టర్కీ సర్వయత్నములు గావించును. టర్కీ, బ్రిటను, జర్మనీ దేశాలతో గావించుకొన్న ఒడంబడికలను విశ్వాసముతో పాటిస్తూ ఉభయదేశాలతో గల స్నేహసంబంధాలు యథారీతిగా నుండునట్లు వ్యవహరించ గలదని ప్రధాని యం. సారజోగ్లూగారు చెప్పిరి. ఇది యే టర్కీ విదేశాంగ విధాన మనిరి.

బ్రిటను వైశత్రు విమానదాడులు

6 విమానాలు కూల్చబడెను

లండను, ఆగస్టు 5:—

నిన్న రాత్రి జర్మను విమానాలు ఇంగ్లాండు మీదికి దాడిచేయలేనపుడు 6 శత్రు విమానాలు కూల్చబడెనని విమాన మంత్రి వర్గ ప్రకటన తెలుపుచున్నది.

ఇంగ్లాండు దక్షిణమున ఆగ్నేయమున కొద్ది సంఖ్య శత్రువిమానాలు దాడిగావించెను. బాంబులు అక్కడక్కడ పడెను. కొద్ది ఆస్తినష్టము కొందరికి ప్రాణాపాయము సంభవించెను.

ఇంగ్లండు ఆగ్నేయమున నొక పట్టణము సమీపమున బహిరంగప్రదేశములో పెద్ద పేలుడుబాంబులు పడెను. అవి యింకనూ కదిలించెనుగాని నష్టమేమీకలుగలేదు. శత్రు విమానాలు దక్షిణవేలుమీదకూడా వచ్చి పెద్ద పేలుడుబాంబులు చిచ్చుబాంబులు పడవేసెను.

బుధవారం ఉదయమున పశ్చిమభాగంమీద దాడి జరిగెను.

మోర్బీ సరేవుకు ఉపద్రవం

కొకోడా జపానీయ చర్యలు

సిడ్నీ, ఆగస్టు 5:—

కొకోడాలో జపానీయుల సైనిక చర్యలు మోర్బీ సరేవుకు ఉపద్రవకరముగా సెంచలరీ యున్నదని వెనుక అధికారులు అభిప్రాయపడకపోయిననూ యీ క్రింది విషయాలు బట్టి ఉపద్రవమున్నదనియే సెంచవలెనని వార్తలు సూచిస్తున్నవి.

కొకోడాలో విమానాశ్రయము జపానీయుల వశమునున్నది. మిత్రసేనలు, విమానాలు వారిమీద దెబ్బతీసినను జపానీయులు లాప్రాంతమున తమ ముఖ్య స్థావరములను రక్షించుకోగల్గియున్నారనియే తెలుస్తున్నది.

న్యూగినీ సముద్రప్రాంతమున జపానీయ నావల రాకపోకలు యిటీవల హెచ్చినవి. శత్రు పోరాటవిమానాల సంఖ్య ఎక్కువ చేయబడెను.

మిత్రసేనలనిరోధము యుంజినప్పటికి బూనాప్రాంతమున జపానీయ సైనికులెక్కువ సంఖ్య చేరగల్గిరనియు వారికి సప్లయిలు చేరుచున్నవనియు నమ్మబడుచున్నది.

ఈ కారణముల బట్టి మోర్స్బీ రేవుకు ఉపద్రవము హెచ్చినదనియే ఎంచవలెను.

మిత్రమండలి ప్రకటన

లండను, ఆగస్టు 5:—

నైరృతి పెసిఫిక్ రంగం యుద్ధ కార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

సామాన్య పహరాచర్యలు రక్షణ కార్యాలు జరుగుట తప్ప మరే విశేషము లేదు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 6:— 12-30 గం.

నవరను 1-కి	(టోకుధర)	39-8-0
నవరను 1-కి	(చిల్లరధర)	39-10-0
మింటుబార్ గోల్డు తులా 1-కి	(రెడి)	53-2-6
,, ,,	(వాయి)	53-5-6
గోల్డుమూసా తులము 1-కి		52-10-6
సీమ వెండి తులము 100-కి	(రెడి)	85-12-0
వెండి ,,	(వాయి)	84-6-0
వెండి తులం 1-కి		0-14-0

కవిరాజ యస్. కె. చక్రవర్తి
రిత్మైడినీ నాలుగైదుమూడుపడులు నిలిచిపోయిన బహిష్టును గం 6 లలో రానుచేయును. పోస్టేజితో అరీరు రూ. 2. సంతాననిరోధపు మందు శాశ్వతముగా రూ. 3. తాత్కాలికముగా రూ. 2. బాబులు ఇంగ్లీషులో వ్రాయుము.
KABIRAJ S, K. CHAKRAVERTY,
P. O. Siralganj, Beat No. 6, BENGAL.

బహిష్టు, గర్భము నీ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటి రిజస్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పక్వతి" గర్భస్రావంటి రిజస్టర్డు గర్భధారణమును, చెరకట నడకను ప్రసవమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta
Phone South 308.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము
పండిత నోరి రామశాస్త్రిలవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

మగ్గిరాల
చందాదారులకు మనవి
మగ్గిరాల, నందివెలుగు మరియు పరిసర గ్రామములలో మా ఆంధ్ర దిన, సచిత్రవార భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు పుయ్యూరు నేషనల్ న్యూస్ ఏజన్సీ ప్రొప్రయిటరు శ్రీ ఆకిగ పూడి వెంకట్రామచౌదరిగారిని మా యూనిట్ వెండరుగా 6-8-42 నుండి నియమించిన పై ఏరియాలోని మా చందాదారులు గమనింతురుగాక.
మేనేజరు,
ఆంధ్రపత్రిక,

ఈశ్వరా రత్నపురయవతేహ్యం
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, ఏ.బి.127. మద్రాసు.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల.

లక్షోటా ప్రశ్నలు
5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములను వ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
ఇంపుల్ స్ట్రీట్, కాకినాడ.

గర్భ బహిష్టు
నివారణకు, దంపతి-కలు, మాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. రిజిస్టర్డు మార్కు-కరవ్రతమును దూడుడు. కాలులు యింగ్లీషులో వ్రాయుము.
KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri)
Branch:70, CORNWALLIS ST, Calcutta.

మహాఖండార్ధకలేహ్యం
అజీర్ణము పైత్యము వాంతులు మొ॥వాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తు॥డబ్బి రు 1 వి. పి. రు 0-7-0 పి. ఇ. ఏ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

విశేషమైన
భద్రతగల
బిడ్డల ఆహారము
Glaxo
గ్లాక్సో
వైద్యప్రపంచము చే ఆమోదింపబడినది.

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

"REMEMBER" Closing Date 7-8-42 (3 p. m.)
WIN First Prize Rs. 10,000 AND HELP Sisters & Brothers in Distress



This is a facsimile of the official receipt. General conditions are stated at its back.

Also

Rs 10,000.—CONSOLATION PRIZES
For ONE, TWO, THREE & FOUR ERROR ENTRIES

The Committee, as a Representative Body of the Government, Red Cross Society, Congress, Hindu Mahasabha & Muslim League nominees on special invitation shall Administer Relief Fund.

All correct solution will be declared on 10th August 1942 and all English Dailies requested to publish same.

The chain of prize competition may be continued till such time help is needed by refugees, evacuees, but persons, not wishing to enter competition, are respectfully requested to send Gift and Donations to:—

The National Committee for Protection of Refugees, Evacuees,
NEW DELHI.

HELP THE NOBLE CAUSE AND WIN HANDSOME PRIZES.
A RARE COMPETITION.

Pre-selected words are given. The word which is the best apt answer to the all correct solution should be written at he space provided in the entry form.

Cut and Post this or use Blank Paper

Competition No. 101 A — ENTRY FORM — Closing Date 7-8-1942

Clues	*Selected Wosds*	*Solution*
1. Worldly men often do conceal fear with this	Grip Grit	1
2. Greediness results often in	Loss Mess	2
3. Persons who care more for their this are uncomforting companions	Face Fare Fate	3
4. People often appear ridiculous when they this a lot ...	Fate Hate Rate	4
5. Mothers need no warning when a cross child needs it ...	Lap Nap	5
6. Parents never this more than necessary their children ...	Hamper Pamper	6
7. Angry Woman's criticism seldom this a bold man ...	Disturb Perturb	7
8. Few are able to ho d their temper, face to face with ...	Dude Rude	8
9. Such woman's behaviour is emparrasing	Bad Mad	9

Pencil or incomplete entries are disqualified. The committee is not liable for lost, mislaid or delayed entries. A winning competitor can receive only one prize. Prize amount is liable to be more or less depending upon actual collection General conditions published and all those which be enforced by the committee in this regard are binding on the competitor.

To

THE NATIONAL COMMITTEE FOR PROTECTION OF REFUGEES EVACUEES, NEW DELHI.

In entering this competition I agree to abide by the competition rules and all conditions in this regard and to accept committee's decision as final and legally binding.

Signature _____

& Address in full _____

ENTRY FEE Re. ONE Per Entry.

Remitted by M. O. or Postal order or as per official receipt No. _____

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.